teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 118 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 23 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత మరోసారి అస్వస్థతకు గురి

ఎయిమ్స్ కు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించిన అధికారులు



న్యూ ఢిల్లీ, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో జ్యుడీషియల్ కస్టడీలో భాగగం ఢిల్లీ తిహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మరోసారి అస్వస్థతకు గురయ్యారు. వైరల్ ఫీవర్ తో పాటు గైనిక్

మిగతా 2 లో



## లోన్ యాప్‌లపై ఈడీ ఉక్కుపాదం

**242 రుణ యాప్ లపై కేసులు నమోదు**

**రూ. 19 కోట్ల 39 లక్షల డిపాజిట్లను అటాచ్ చేసిన ఈడీ అధికారులు**

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): లోన్ యాప్ లపై ఈడీ ఉక్కుపాదం మోపుతోంది. లోన్ యాప్ ల కేసులో మరో రూ. 19 కోట్ల 39 లక్షల డిపాజిట్లను అటాచ్ చేసింది. గతంలో లోన్ యాప్ లపై తెలంగాణలో 118 కేసులు నమోదు చేసింది. ఈ కేసుల ఆధారంగా 242 రుణ యాప్ లపై మనీలాండరింగ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. గతంలో పలు ఫిన్ టెక్ కంపెనీలకు చెందిన ఆస్తులు, బ్యాంకు అకౌంట్లను సీజ్ చేసింది ఈడీ. తాజాగా నిమిష ఫిన్ టెక్, రాజ్ కోట్ ఇన్వెస్ట్ మెంట్స్, మహానంద ఇన్వెస్ట్ మెంట్స్, బస్కిన్ మేనేజ్ మెంట్ సహా ఇతర సంస్థలకు చెందిన 19కోట్ల39లక్షల రూపాయల ఫిక్స్ డ్ డిపాజిట్లను, బ్యాంకు ఖాతాల్లో ఉన్న డబ్బును ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు అటాచ్ చేశారు.

## డెంగ్యూ ఫీవర్ డేంజర్



**మామూలు జ్వరమేనని నిర్లక్ష్యం చేస్తే సవాళ్లు మధ్య ఆరోగ్యం**

**సరైన చికిత్స తీసుకోకపోతే తీవ్ర సమస్యలు**

**రాష్ట్రంలో ఈ ఏడాది ఇప్పటికి నమోదైన కేసుల సంఖ్య 4100**




తెలంగాణలో వర్షాలతో పాటు డెంగ్యూ ఫీవర్ కూడా తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఆగస్టు నెలలో తొలి పద్దెనిమిది రోజుల్లోనే అధికారికంగా 1624 మందికి డెంగ్యూ సోకినట్లుగా నిర్ధారణ అయింది. ఇందులో సగం ఒక్క హైదరాబాద్లోనే నమోదయ్యాయి. తర్వాత వరంగల్లో డెంగ్యూ బాధితులు ఎక్కువగా ఉన్నారు. కొంత ప్రాణాలు కూడా కోల్పోతున్న ఘటనలు నమోదవుతున్నట్లు అక్కడక్కడా సమాచారం.

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్):పట్టణ ప్రాంతాల్లో టెస్టులు చేయించుకోవడం వల్ల ఎక్కువగా కేసులు నమోదవుతున్నాయి. డెంగ్యూ బారిన పడినా.. లోకల్ వైద్యం చేయించుకుంటూ ఎక్కువ సంఖ్యలో గ్రామీణులు ఉంటారని అంచనా వేస్తున్నారు. డెంగ్యూ ఫీవర్ అత్యంత ప్రమాదకరమైనది. నిర్లక్ష్యం చేస్తే ప్లేట్ లెట్స్ పడిపోవడమే కాదు, అంతర్గతంగా

మిగతా 2 లో




## రుణమాఫీపై రైతుల ఆందోళన

**బ్యాంకుల వద్ద రైతుల పడిగాపులు**

**ప్రభుత్వం తీరుతో అయోమయంలో అన్నదాతలు**

ప్రభుత్వం అందించిన చల్లని కబురు తమకు అందలేదని కొందరు రైతులు గగ్గోలు పడుతున్నారు. రుణమాఫీతో తమ బ్యాంక్ బాకీ చెల్లిపోయి సంతోషంగా ఉందామంటే ఇటు బ్యాంక్ అధికారులు, అటు ప్రభుత్వ తీరుతో రైతులు తికమక పడుతూ ఆందోళన చెందుతున్నారు.

హన్మకొండ, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్):బ్యాంకు గోడలకు అతికేసిన జాబితాలో తమ పేరు ఉందో లేదో అని రైతులు బ్యాంకర్ల చుట్టూ తిరుగుతూ వాకబ్ చేస్తున్నారు. ఐనా స్పష్టత రాకపోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తూ బ్యాంకుల వద్ద పడిగాపులు పడుతూ దీనంగా ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది. రుణమాఫీ పొందిన రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కొత్తగా రుణాలు తీసుకుంటుండగా మాఫీ కానీ రైతుల పరిస్థితి

మిగతా 2 లో

## ప్రజాపాలనలో ప్రశ్నించటమే పాపమా

**ప్రశ్నిస్తే పోలీసులు లేదంటే గుండాలను ప్రయోగిస్తారా**



**పరిపాలన అంటే పచ్చి బూతులు, పిచ్చి మాటలేనా**

**రేవంత్ సర్కార్ పై కేటీర్ సూటి ప్రశ్నలు**

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): ప్రజాపాలనలో ప్రశ్నించటమే పాపమా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. రైతులు, విద్యార్థులు, జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు ఎవరు ప్రశ్నించినా అయితే పోలీసులు లేదంటే మీ గుండాలను ప్రయోగిస్తారా అని ప్రశ్నించారు. హామీలు అమలు చేయాలంటే బెదిరింపులు, బ్లాక్ మెయిళ్లు, దాడులు, కేసులు

మిగతా 2 లో



## గ్రూప్-2 పరీక్షల షెడ్యూల్ విడుదల

**డిసెంబర్ 15, 16లో నిర్వహించనున్నట్లు టీజీఎస్పీఎస్సీ ప్రకటన**


తెలంగాణ బ్యూరో, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో గ్రూప్-2 పరీక్షల షెడ్యూల్ ను టీజీఎస్పీఎస్సీ గురువారం విడుదల చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు తెలిపింది. ఉదయం, సాయంత్రం రెండు సెషన్లలో ఈ పరీక్ష ఉంటుంది. ఆయా తేదీల్లో

మిగతా 2 లో

## మోసం రేవంత్ రెడ్డిది, పాపం కాంగ్రెస్ పార్టీది


**ఏ ఊర్లో నైనా వంద శాతం రుణమాఫీ అయిందా..?**

**సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సంచలన వాఖ్యలు**



జనగామ జిల్లా, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): రైతుల రుణమాఫీ విషయంతో సీఎం రేవంత్ రెడ్డి నిజ స్వరూపం బయట పడింది. మోసం రేవంత్ రెడ్డిది, పాపం కాంగ్రెస్ పార్టీది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలో రుణమాఫీపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి జనగామకు వచ్చి

మిగతా 2 లో




## రాత్రి వేళల్లో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం

**సామాజిక మాధ్యమాల్లో ప్రచారం.. స్పందించిన పోలీసులు**

**వదంతులు నమ్మవద్దని పోలీసుల సూచనలు**

హైదరాబాద్, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): రాత్రి వేళల్లో మహిళలకు పోలీసుల ఉచిత రవాణా సౌకర్యమంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. దీనిపై హైదరాబాద్ పోలీసులు స్పందించారు. ఆ మెసేజ్‌తో తప్పుదోవ పట్టిస్తున్నారని వెల్లడించారు. వదంతులు నమ్మవద్దని రాచకొండ

మిగతా 2 లో



## డాక్టర్ హత్యాచారం కేసులో పోలీసులపై సుప్రీం కోర్టు సిరియస్

**పోలీసుల ఆలస్యం అత్యంత ఆందోళనకరం: సుప్రీంకోర్టు**

**నిరసన చేపడుతున్న డాక్టర్లు విధుల్లో చేరాలని కోరిన ధర్మాసనం**

న్యూ ఢిల్లీ, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారం కేసులో అసహజ మరణాన్ని నమోదు చేయడంలో కోల్‌కతా పోలీసులు ఆలస్యం చేయడం అత్యంత ఆందోళనకరం అని సుప్రీంకోర్టు గురువారం పేర్కొంది. అసహజ మరణంగా కేసు నమోదు కాకముందే ఆగస్టు 9న సాయంత్రం 6.10 నుంచి 7.10 గంటల మధ్య పోస్టుమార్టం నిర్వహించడం చాలా

మిగతా 2 లో

## రాష్ట్ర రాజకీయాల్లో అనూహ్య పరిణామం

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హైకోర్టు నోటీసులు జారీ**



హైదరాబాద్, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర రాజకీయాల్లో మరో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హైకోర్టు గురువారం నోటీసులు జారీ చేసింది. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కొత్తగూడెం సభలో బీజేపీపై సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశ

మిగతా 2 లో



## కేసీఆర్, హరీశ్‌రావు ఒత్తిడి వల్లే కాళేశ్వరం ప్రాజెక్టులో తప్పిదాలు

**టెక్నికల్ అంశాలపై కాళేశ్వరం కమిషన్ ఫోకస్**

**రెండోరోజు విచారణలో నరేందర్ రెడ్డి నుండి కీలక సమాచారం**

.. వివరాలు 2లో

## బీఆర్ఎస్ సృష్టించిన సంక్షోభం ఉబిలో కాంగ్రెస్ ప్రభుత్వం

**సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు**

హన్మకొండ జిల్లా, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ సృష్టించిన సంక్షోభం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం బయట పడలేక పోతుందని తెలంగాణ కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు అన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు గురువారం నాడు నిర్వహించారు. ఈ సమావేశాలకు సీపీఐ



మిగతా 2 లో

# రుణమాఫీపై రైతుల ఆందోళన



మొదటి పేజీ తరువాయి

దారుణంగా మారిందని,వారి ఆవేదనను చూస్తే ఒళ్ళు గగుర్పాటుకు గురయ్యే పరిస్థితి కనబడుతుందని కొందరు రైతులు అంటున్నారు.బ్యాంకు వద్ద ఉన్న రైతులను పలకరిస్తే వారి ఆవేదన కొందరికి కన్నీళ్లు తెప్పిస్తున్న పరిస్థితి చోటుచేసుకుందని తెలిపారు. ప్రభుత్వం రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తానని చెప్పి కొందరికి చేయకపోవడం ఏమిటో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. రుణమాఫీ జాబితాలో తమ పేరు ఉందో లేదో అని గద్దోలు పడుతూ జాబితాను జల్లెడ పడుతున్నారు. అయితే గ్రామాన్ని యూనిట్ గా తీసుకుంటే కొంతమందిని రైతులకు మాఫీ కాకపోవడంతో ఏమీ చేయాలో తెలియని అయోమయ పరిస్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. హన్మకొండ జిల్లాలో 1,44,000 మంది రైతులు ఉండగా అందులో 49,598 మంది రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమైనట్లుగా బ్యాంకర్లు తెలుపుతున్నారని రైతులు బ్యాంక్ అధికారులు తెలిపారు. మిగిలిన వారికి బ్యాంకర్ల నుంచి ఎలాంటి సమాధానం లేకపోవడంతో తమకు రుణమాఫీ అవుతుందా కాదా అని ఆందోళన చెందుతున్నారు. హన్మకొండ జిల్లాలో 1,44,000 పట్టాదారు పాస్ పుస్తకాలు ఉండగా అందులో 49,598 పట్టాదారు పాస్ పుస్తకాలు కలిగిన వారికి రుణమాఫీ అయినట్లుగా వ్యవసాయ అధికారులు తెలిపారు. మొదటి విడతలో 25,391 మందికి, రెండవ విడుతలో 14 700 మందికి , మూడో విడుతలో 9056 మందికి రుణమాఫీ అయినట్లు బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు అన్నారు.ఇందుకుగాని రూ. 48 కోట్ల 17 లక్షలు ప్రభుత్వం బ్యాంకులలో జమ చేసినట్లు అధికారులు తెలిపారు. ఐతే తెలంగాణ ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలు కాకుండా రేషన్ కార్డ్ ఆధారంగా రుణమాఫీ చేసినట్లయితే సగానికంటే ఎక్కువ మంది రైతులు మాఫీ పొందినట్లేనని కొందరు అధికారులు అంటున్నారు.. హన్మకొండ జిల్లాలోని వివిధ మండలాల రైతులను పలకరించగా తమకు సాంకేతిక కారణాలవల్ల రుణమాఫీ కాలేదని వాపోతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన అర్హుల జాబితాలో తాము ఉన్నప్పటికీ బ్యాంకు అధికారులు తమకు రుణమాఫీ వర్తించదని కారణాలు చెప్తూ ఇంటికి పంపిస్తున్నారని రైతులు ఆవేదనతో వెలిబుచ్చారు. మండలాలలోని వివిధ బ్యాంకులు అధికారులను సంప్రదించగా రుణమాఫీ జాబితాలో ఉన్న రైతులందరికీ మాఫీని వర్తింప చేస్తున్నామని తెలిపారు. బ్యాంకులలో ఉన్న వారి సమాచారం కు వారి వద్ద ఉన్న ఆధారాలకు సంబంధం లేకపోవడంతో కొంతమంది రైతులకు రుణమాఫీ వర్తించకుండా ఉండే పరిస్థితి ఏర్పడిందని వ్యవసాయ అధికారులు, బ్యాంకు అధికారులు తెలిపారు. మూడో విడుదల రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్తున్న ప్రభుత్వం సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆధారాలను ఇవ్వలేదని దాంతో రైతులు రుణాలు పొందలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కొందరికి రుణమాఫీ చేసి మరికొందరికి సాంకేతిక కారణాలతో రుణమాఫీ వర్తింపజేయకపోవడం పట్ల రైతులు తీవ్రమైన మానసిక ఒత్తిడి గురవుతున్నట్లు రైతులు ఆవేదనతో తెలిపారు. హన్మకొండ జిల్లాలోని వ్యవసాయ అధికారులు, బ్యాంక్ అధికారులు, రైతులు సమన్వయంతో అర్హులైన రైతులకు రుణమాఫీ వర్తింప చేసే విధంగా చూడాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

# ప్రజాపాలనలో ప్రశ్నించటమే పాపమా

మొదటి పేజీ తరువాయి

పెట్టడమేంటని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఆనాటి ఎమర్జెన్సీని అప్రకటితంగా అమలు చేయటమేనా అని ప్రశ్నించారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు తెలంగాణా భయపడదని కేటీఆర్ స్పష్టం చేశారు. గుర్తు పెట్టుకో మిస్టర్ చీఫ్ మినిస్టర్ ఎంత అణిచివేస్తే అంత ఎదురు తిరుగుతామని హెచ్చరించారు. ఏడాది కూడా తిరగకముందే ఇంత ఫ్రస్ట్రేషనా అని ప్రశ్నించారు. ఇది ఆరంభమే అని ముందున్నది ముసళ్ల పండగ అని వ్యాఖ్యానించారు. రుణమాఫీ పై ప్రశ్నిస్తేనే బెదిరిపోతున్నారు, భయపడుతున్నారని ఇంకా మీ ఆరు గ్యారంటీలు 420 హామీల గురించి అడిగితే ఏమైపోతారో అని ఎద్దేవా చేశారు. పరిపాలన అంటే పచ్చి బూతులు, పిచ్చి మాటలు అనుకున్నావా అని కేటీఆర్‌ను నిలదీశారు. పూర్వాశ్రమంలో ప్రవర్తించినట్లే ప్రవరిస్తే అందలమెక్కించటానికి ఇది కాంగ్రెస్ పార్టీ కాదు%ొ % తెలంగాణ అని అన్నారు. నువ్వు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రజలు నిన్ను వదలరని అన్నారు. వారికి బీఆర్ఎస్ అండగా ఉంటదని.. వెంటాడుతది.. వేటాడుతదని స్పష్టం చేశారు.

ఈ దాడులు, దౌర్జన్యాలు, కేసులు, బెదిరింపులు బీఆర్ఎస్ కు కొత్త కాదని కేటీఆర్ అన్నారు. నీకన్నా తీస్ మార్ ఖాన్ లే ఇలాంటి ఎన్నో ప్రయత్నాలు చేసి ఆగమైపోయిన్రు అని రేవంత్ రెడ్డికి గుర్తుచేశారు. కాంగ్రెస్ కు ఇచ్చిన హనీమూన్ సమయం అయిపోయిందని తెలిపారు. ఇక ప్రజా క్షేత్రంలో మిమ్మల్ని కడిగేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. ఇంకా కేసులే పెట్టుకుంటావో%ొ %తల పట్టుకుంటావో ఛాయిస్ నీకే అని తెలిపారు. అధికార పక్షమైనా ప్రతి పక్షమైన ప్రజల కోసం తమ పోరాటం మాత్రం ఆగదని పేర్కొన్నారు.

# డాక్టర్ హత్యాచారం కేసులో పోలీసులపై సుప్రీం కోర్టు సిరియస్

మొదటి పేజీ తరువాయి



ఆశ్చర్యంగా ఉందని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ అన్నారు. ఆగస్టు 9 సాయంత్రం 6.10 గంటలకు పోస్టుమార్టం ఎలా నిర్వహించబడింది, అయితే అసహజ మరణ సమాచారం ఆగస్టు 9 రాత్రి 11.30 గంటలకు తాలా పోలీసు స్టేషన్‌కు పంపబడింది. ఇది చాలా ఆందోళన కలిగిస్తుంది అని త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది. బెంగాల్ రాష్ట్ర పోలీసుల తీరును కోర్టు ప్రశ్నించింది. 30 ఏళ్లలో ఇలాంటి పోలీసుల తీరును చూడలేదని పేర్కొంది. కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో పోస్ట్‌గ్రాడ్యుయేట్ వైద్యురాలిపై హత్యాచారం సంబంధించిన కేసును ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జెబి పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం సుమోటోగా విచారణ ప్రారంభించింది. కోల్‌కతా డాక్టర్ హత్యాచారం కేసులో ఐదవ రోజు కేంద్ర ఏజెన్సీ దర్యాప్తు ప్రారంభించిందని, ప్రతిదీ మార్చబడిందని కేసును విచారిస్తున్న సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ సుప్రీంకోర్టుకు తెలిపింది. సీబీఐ తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, బాధితుడి సీనియర్ వైద్యులు, సహచరులు పట్టుబట్టడంతో మృతదేహాన్ని దహనం చేసి వీడియోగ్రఫీ చేసిన తర్వాత రాత్రి 11:45 గంటలకు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు సుప్రీంకోర్టుకు తెలియజేశారు. అత్యాచారం-హత్య ఘటనపై తొలి ఎంట్రీని నమోదు చేసిన కోల్‌కతా పోలీసు అధికారిని తదుపరి విచారణకు హాజరు కావాల్సిందిగా కోర్టు ఆదేశించింది. ఇది ఆత్మహత్య అని రాష్ట్ర పోలీసులు తల్లిదండ్రులకు చెప్పారని, ఆపై అది హత్య అని చెప్పారని సీబీఐ కోర్టుకు తెలిపింది. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రభుత్వ ఆస్పత్రిలో తనకు జరిగిన ఓ అనుభవాన్ని ఆయన గుర్తు చేశారు. పబ్లిక్ హాస్పిటల్‌లో ఉన్న ఫ్లోర్‌పై ఓసారి నిద్రపోయినట్లు ఆయన వెల్లడించారు.తమ బంధువు ఒకర్ని ఆస్పత్రిలో చేర్పించినపుడు.. ప్రభుత్వ ఆస్పత్రి నేలపై పడుకున్నట్లు సీజే చంద్రచూడ్ తెలిపారు. డాక్టర్లు 36 గంటల పాటు నిర్వరామంగా పనిచేసిన సందర్భాలను ప్రత్యక్షంగా చూసినట్లు సీజే తెలిపారు. కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్ రేప్, హత్య కేసులో విచారణ జరుగుతున్న సమయంలో ఆయన ఈ విషయాన్ని ప్రస్తావించారు. నిరసన ప్రదర్శన చేపడుతున్న డాక్టర్లు తక్షణమే విధుల్లో చేరాలని సుప్రీం ధర్మాసనం కోరింది. విధుల్లో చేరిన డాక్టర్లకు ఉద్యోగ రక్షణ కల్పించేందుకు కోర్టు హామీ ఇస్తుందని సీజే తెలిపారు. ఒకవేళ డాక్టర్లు విధుల్లో చేరుకుంటే, అప్పుడు ఎలా ప్రజా ఆరోగ్య వ్యవస్థ పనిచేస్తుందని చంద్రచూడ్ ప్రశ్నించారు. సుప్రీం త్రిసభ్య ధర్మాసనం ఈ కేసును విచారిస్తున్నది.

# డెంగ్యూ ఫీవర్ డేంజర్

మొదటి పేజీ తరువాయి

రక్త స్రావం జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. డెంగ్యూ ఫీవర్కు సరైన చికిత్స తీసుకోకపోతే అనేక సమస్యలు వస్తాయని అంటున్నారు. డెంగ్యూ సోకినప్పుడు వచ్చే హై ఫీవర్ వల్ల చెమటలు పట్టడం, శ్వాస తీసుకోవడం సమస్యగా మారడం వంటి ఇబ్బందులు వస్తాయి. బాడీలో సోడియం, పొటాషియం వంటివి తగ్గిపోవడానికి కారణం అవుతాయి. ఇప్పటికే ఇతర సమస్యలు ఉంటే పెద్ద ఎత్తున డెంగ్యూ ప్రాణాంతకం అయ్యే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు ఇప్పటికే స్పష్టం చేశారు. తెలంగాణలో ఈ ఏడాది ఇప్పటి వరకూ 4100 కేసులు నమోదయ్యాయి. సగానికి పైగా హైదరాబాద్లోనే రికార్డవుతున్నాయి. ప్రతీ సారి వర్షాకాలం సమయంలోనే ఎక్కువగా ఈ కేసులు నమోదవుతాయి. అందుకే డెంగ్యూ సీజన్ గా కూడా చెబుతూంటారు. అదుకే.. జ్వరం వచ్చినప్పుడు వెంటనే వైద్యుడ్ని సంప్రదించాలి .. మామూలు జ్వరమే అని నిర్లక్ష్యం చేస్తే ఆరోగ్య పరంగా అనే సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. డెంగ్యూ పూర్తిగా



దోమ కాటు వల్లనే వస్తుంది. డెంగ్యూ కు కారణం అయ్యే దోమ.. మోకాళ్ల లోపు ఎత్తులో మాత్రమే ఉంటుంది. అంత కంటే కిందనే కుడుతుందని చెబుతున్నారు. అందుకే.. వర్షాకాలం ఇళ్లలో ఎక్కడా నీటి చెలమలు లేకుండా చూసుకోవాలి . అన్నీశుభ్రంగా ఉంచుకోవాలి. అంతే కాదు.. ఖచ్చితంగా దోమల నివారణకు.. ఏదో ఒకటి ఉపయోగించాలని సలహాలిస్తున్నారు. అన్నింటి కంటే ముఖ్యంగా ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలని అంటున్నారు. సాధారణంగా జ్వరం వస్తుంది పోతుంది.. కానీ డెంగ్యూ ఫీవర్ వస్తే.. చాలా తీసుకుపోతుంది.. డబ్బు, ఆరోగ్యం సహా అన్నీ. అందుకే ఈ జ్వరం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సలహాలిస్తున్నారు.

# గ్రూప్-2 పరీక్షల షెడ్యూల్ విడుదల

మొదటి పేజీ తరువాయి

ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఫస్ట్ సెషన్, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ సెషన్ ఉంటుంది. తొలి రోజు అంటే డిసెంబర్ 15న పేపర్-1, పేపర్-2 పరీక్షలను, మరుసటి రోజు డిసెంబర్ 16న పేపర్-3, 4 పరీక్షలను నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సీ వెబ్ నోట్లో పేర్కొంది. మొత్తం 783 గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి 2022 డిసెంబర్ 29న టీజీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 5.51 లక్షల మంది అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేస్తుకున్నారు. అయితే పేపర్ లీకేజీ, ఎన్నికలు తదితర కారణాలతో ఈ పరీక్ష వాయిదా పడుతూ వస్తోంది. అనంతరం ఈ నెల 7,8 తేదీల్లో ఈ పరీక్షను నిర్వహించాలని టీఎస్పీఎస్సీ భావించింది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ ను సైతం విడుదల చేసింది. అయితే డీఎస్సీ పరీక్షల నేపథ్యంలో ఈ ఎగ్జామ్స్ ను వాయిదా వేయాలని అభ్యర్థులు ఆందోళనలు చేశారు. దీంతో ప్రభుత్వం ఈ పరీక్షలను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ పరీక్షల తేదీలను విడుదల చేసింది టీజీపీఎస్సీ. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చేసిన జాబ్ క్యాలెండర్ ప్రకారం వచ్చే ఏడాది మే, అక్టోబర్ నెలల్లో రెండు గ్రూప్-2 నోటిఫికేషన్లు విడుదల కానున్నాయి. ఆ నాటిఫికేషన్ల విడుదల నాటికి 2022 నోటిఫికేషన్ కు సంబంధించిన గ్రూప్-2 నియామక ప్రక్రియను పూర్తి చేయాలన్నది పబ్లిక్ సర్వీస్, ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది.

# రాష్ట్రంలో ప్రభుత్వ హాస్పిటల్స్, కాలేజీల వద్ద భద్రత పెంపు





## డాక్టర్లు, మెడికోలకు భరోసా కలిగించేలా చర్యలు

## సీపీలు, ఎస్పీలను అప్రమత్తం చేసిన డీజీపీ ఆఫీస్

తెలంగాణ బ్యూరో, ఆగష్టు 22 (తీన్మార్ న్యూస్): కోల్‌కతా ఘటన నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్పిటల్స్, మెడికల్ కాలేజీల వద్ద భద్రత పెంపుపై పోలీస్ డిపార్ట్‌మెంట్ దృష్టి సారించింది. మెడికోలు, వైద్యుల భద్రతకు భరోసా కల్పించేందుకు చర్యలు చేపట్టించింది. జూనియర్ డాక్టర్లపై దాడులకు అవకాశం లేకుండా స్థానిక పోలీసులతో సెక్యూరిటీ పెంచాలని కమిషనర్లు, ఎస్పీలకు డీజీపీ కార్యాలయ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. రక్షణ కల్పించేందుకు విజువల్ పోలీసింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. ఉస్మానియా, గాంధీ హాస్పిటల్ సహా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. సిబ్బంది ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్పిటల్స్ వద్ద సెక్యూరిటీ విధులు నిర్వహిస్తున్న ప్రైవేటు ఏజెన్సీల నుంచి పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని సూచించారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి సూచనలు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశించారు.

# ఎస్సీ వర్గీకరణ పూర్తి ఫలాలు అందడానికి మరో ఉద్యమం

## ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): ఎస్సీ వర్గీకరణే ఏకైక లక్ష్యంగా ముప్పై ఏండ్ల క్రితం మొదలైన ఉద్యమం ఎట్టకేలకు ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం ద్వారా సాకారమైందని, ఇప్పుడు మాదిగ రిజర్వేషన్ ఉద్యమం మరో రూపం తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ వ్యాఖ్యానించారు. రాజకీయ ఉద్యమం ద్వారా సాధ్యంకానిది చట్టపరంగా సాధించానని, ఇక వర్గీకరణ పూర్తి ఫలాలు అందాలంటే క్రీమీలేయర్ విధానం తప్పదని స్పష్టం చేశారు. లేనట్లయితే ఇప్పటివరకు రిజర్వేషన్ ఫలాలు అనుభవించిన కుటుంబాలు, కులాలే ఇకపైన కూడా ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఆధిపత్యం చెలాయిస్తాయని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ స్ఫూర్తి కార్యరూపం దాల్చాలంటే వర్గీకరణ తరహాలోనే క్రీమీలేయర్ కూడా ఉనికిలోకి రావాలన్నారు. ఇప్పటివరకూ జరిగిన ఉద్యమం ఒక ఎత్తయితే ఇకపైన చేయాల్సింది మరో సాహసం అని అన్నారు.

# మోసం రేవంత్ రెడ్డిది, పాపం కాంగ్రెస్ పార్టీది

మొదటి పేజీ తరువాయి

కొమురవెల్లి మల్లన్న మీద ఓట్టు వేసి ఆగస్టు 15 వరకు రైతులకు రుణమాఫీ చేస్తా అన్నడు. ఏ ఊర్లో నైనా వంద శాతం రుణమాఫీ అయిందా.. అని ప్రశ్నించారు. ఇంకా 22 లక్షల మందికి రుణమాఫీ కాలేదు. ఇదే విషయాన్ని కాంగ్రెస్ మంత్రులే ఒప్పుకున్నారని గుర్తు చేశారు. రుణమాఫీ మొత్తం కాలేదని, తెలంగాణ ప్రజలను కాపాడాలని యాదగిరిగుట్ట నర్సింహ స్వామిని వేడుకున్నాని చెప్పారు. ఆగస్టు నెల వచ్చినా ఊర్లల్లో చెరువులు నింపడం లేదు. రైతుబీమా, రైతుబంధు ఇచ్చి చెరువులు నింపిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. జాబ్ క్యాలెండర్ ఏమైంది.. రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ అని నిలదీశారు. అసెంబ్లీలో చర్చకు రేవంత్ రెడ్డి భయపడ్డాడని ఎద్దేవా చేశారు. అలాగే పోలీసులను హెచ్చరిస్తున్న మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నరు. కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. చీఫ్ సెక్రటరీ మెడలు వంచైనా సరే రుణమాఫీ చేయిస్తాం. ఆయన వెంట ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# రాత్రి వేళల్లో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం

మొదటి పేజీ తరువాయి

పోలీసులు ఎక్స్ వేదికగా సూచనలు చేశారు. వదంతులు నమ్మవద్దు రాత్రి సమయాల్లో ఒంటరిగా ఉండే మహిళలు 1091, 7837018555 పోలీస్ హెల్ప్ లైన్ నంబర్లను సంప్రదిస్తే సహాయం పొందొచ్చనే మెసేజ్ సోషల్ మీడియా, ఇంటర్నెట్‌లో వ్యాప్తి చెందుతోంది. 78370 18555 ఈ నెంబర్ తెలంగాణ పోలీస్‌కు సంబంధించినది కాదు. మీకు ఎలాంటి ఎమర్జెన్సీ ఉన్నా 100 కి డయల్ చేయండి. తెలంగాణ పోలీస్ కు సంబంధం లేని వార్తలను ప్రచారం చేయకండి' అని రాచకొండ పోలీస్ క్లారిటీ ఇచ్చారు.

# బీఆర్ఎస్ సృష్టించిన సంక్షోభం ఉబిలో కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబ శివరావు మాట్లాడుతూ చైతన్య వంతంగా పార్టీని బలోపేతం చేయడానికి కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 25 నాటికి సీపీఐ వందేళ్లు పూర్తి చేసుకుంటుందని అన్నారు. బీఆర్ఎస్ సృష్టించిన సంకోభం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం బయట పడలేక పోతుందని అన్నారు. రుణమాఫీ వందశాతం అమలు కాలేదని ప్రజల నుంచి వినిపిస్తుందని చెప్పారు. ప్రజా వ్యతిరేకతను మూటకట్టుకోవద్దని కోరుకుంటున్నామని అన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని విమర్శించారు. బీజేపీని నిలువరించడంతో పాటు సీపీఐ బలోపేతం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు పాలనా సాగని పక్షంలో పోరాటం చేస్తామని అన్నారు.

# కేసీఆర్, హరీశ్‌రావు ఒత్తిడి వల్లే కాళేశ్వరం ప్రాజెక్టులో తప్పిదాలు

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): టెక్నికల్ అంశాలపై కాళేశ్వరం కమిషన్ ఫోకస్ పెట్టింది. గురువారం జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ రెండోరోజు విచారణ చేపట్టగా కమిషన్ ఎదుట మాజీ ఈఎన్సీ మురళీధర్, సీడీవో మాజీ ఈఎన్సీ నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ మేరకు ప్రాజెక్ట్‌కు సంబంధించిన కీలక అంశాలను వివరించారు. ప్రాజెక్ట్‌ను ఎల్ అండ్ టీ నా లేక మీరు డిజైన్ చేశారా అడిగిన ప్రశ్నకు సెంట్రల్ డిజైన్ రూపొందించిందని తెలిపారు. డిజైన్‌లో ఎల్ అండ్ టీ ఇంజినీర్లు కూడా పాల్గొన్నారని వెల్లడించారు. డిజైన్‌లో ఎలాంటి లోపాలు లేవని, మెయింటినెన్స్ లోపాలే డ్యామేజ్‌కు కారణమని నరేందర్ చెప్పారు. కన్‌స్ట్రక్షన్ జరిగిన ప్రాంతానికి తాను వెళ్లలేదని కన్‌స్ట్రక్షన్ అసలు తన, పరిధిలోనిది కాదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల విషయంలో మాజీ సీఎం కేసీఆర్, హరీశ్‌రావు ఒత్తిడి తెచ్చారని నరేందర్ రెడ్డి ఆరోపించారు. వాళ్లిద్దరితో పాటు ఉన్నతాధికారులు డిజైన్లు త్వరగా ఆమోదించాలని తమను ఒత్తిడికి గురిచేశారని చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు నిర్మాణం జరిగేటప్పుడే ప్రభుత్వ ఒత్తిడి, అధికారుల నిర్లక్ష్యం వల్ల తప్పిదాలు జరిగాయని వివరించారు.

# రాష్ట్ర రాజకీయాల్లో మరో అనూహ్య పరిణామం

మొదటి పేజీ తరువాయి

వ్యాప్తంగా ఉన్న రిజర్వేషన్లను ఎత్తేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని, రాజ్యాంగాన్ని మార్చబోతున్నారని కామెంట్ చేశారు. అదేవిధంగా దేశాన్ని హిందూ రాజ్యంగా మార్చేందుకు 1925లోనే ఆర్ఎస్ఎస్ ప్రతినబూనిందని అన్నారు. ఆ కుట్రలో భాగంగానే 2025లో భారత దేశాన్ని పూర్తిగా హిందూ దేశంగా మార్చబోతున్నారని అన్నారు. అందుకే కేంద్రంలో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తుందంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అయితే, ఈ వ్యాఖ్యలపై బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం పిటిషన్ వేశారు. అయితే, కింది కోర్టు పలుమార్లు కేసును వాయిదా వేస్తుండటంలో వెంకటేశ్వర్లు ఇటీవలే రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టు ఆదేశాల మేరకు సీఎం రేవంత్ వ్యాఖ్యలపై నాంపల్లి కోర్టు నోటీసులు జారీ చేసింది.

# జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత మరోసారి అస్వస్థతకు గురి

మొదటి పేజీ తరువాయి

సమస్యతో ఆమె బాధపడుతున్నట్లు సమాచారం. దీంతో ఆమెను అధికారులు ఎయిమ్స్ కు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. కాగా గత జులైలోనూ కవిత జ్వరం, గొంతునొప్పితో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అధికారులు ఆమెను జైలు నుంచి ఎయిర్స్ కు దీనదయార్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం తిరిగి జైలుకు తరలించారు. తాజాగా మరోసారి కవిత అస్వస్థతకు గురికావడంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిటెండ్, కవిత సోదరుడు కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఈరోజు ఢిల్లీకి వెళ్లనున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే కవిత కేసు విచారణను నిన్న ఈ నెల 28కి కోర్టు వాయిదా వేసింది. బుధవారం కవితపై ఢిల్లీ రౌస్ అవెన్యూ కర్టులో విచారణ జరగ్గా తిహార్ జైలు నుంచి కవితను అధికారులు వర్చువల్ గా కోర్టులో హాజరుపరిచారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఆక్రమణలతోనే ఈ దుస్థితి...

ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ ఇలా అన్ని మెట్రో సిటీస్ వరద బాధిత నగరాలే. ఎందుకంటే నగరాలు వేగంగా విస్తరిస్తున్నాయి. భూముల విలువ విపరీతంగా పెరిగిపోయింది. ప్రైమ్ లొకేషన్ లో గజం దొరికినా చాలు అన్నట్లుగా పరిస్థితి మారిపోయింది. దీంతో కొందరు నాలాలు, చెరువుల భూముల్ని కబ్జా చేయడం మొదలు పెట్టారు. అందుకే హైదరాబాద్ సహా మెట్రో నగరాలది ఇదే పరిస్థితి. మన హైదరాబాద్ విషయానికే వద్దాం. భాగ్యనగరానికి 400 ఏళ్ల చరిత్ర ఉంది. 1925 నాటికి భాగ్యనగర జనాభా నాలుగున్నర లక్షలు మాత్రమే. 1950 నాటికి 10 లక్షల దాకా చేరుకుంది. ఇప్పుడు కోటి దాటిపోయింది. మరి సౌకర్యాలు ఇంకెంత పెరిగి ఉండాలి. ఎప్పుడో నిజాం కాలం నాటి డ్రైనేజీలే ఇంకా వాడడంతోనే హైదరాబాద్ కు తరచూ ఈ సమస్య వస్తోంది. పెరుగుతున్న జనాభాకు తగ్గట్లు గత పాలకులు సరైన చర్యలు తీసుకోకపోవడం, కార్యాచరణ రెడీ చేసినా అవి ముందుకు జరగకపోవడంతో సమస్యలు పెరిగి ఇదిగో ఇలా రోడ్లే చెరువులుగా మారిపోయిన సీన్ కనిపిస్తోం

ఓ స్టడీ ప్రకారం హైదరాబాద్ లో 5 శాతం జనాభాకు వరదలతో హైరిస్క్ ఉంటోంది. ఏకంగా 93 శాతం జనాభాకు మధ్యస్థంగా ఫ్లడ్ రిస్క్ ఉంటోంది. ఇక కేవలం 2 శాతం జనాభాకే లో రిస్క్ ఉంది. అంటే సిటీలో మెజారిటీ జనాభాకు వరద ముప్పు ఉంది. ఇళ్లల్లోకి నీరు చేరడం, లోతట్టు ప్రాంతాలు మునిగిపోవడం, ఫలితంగా ట్రాఫిక్ జామ్ అవడం.. ఇలా అంతా ఎఫెక్ట్ అవుతున్నారు. ఇప్పుడు హైడ్రా చెరువుల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. మరి నాలాలపై అక్రమ నిర్మాణాల విషయంలోనూ అదే స్పీడ్ చూపుతారా అన్న చర్చ సిటీ జనాల్లో పెరుగుతోంది. ఎందుకంటే అంతా గట్టిగా అనుకుంటేనే మార్పుకు నాంది పడుతుంది. అలా జరిగినప్పుడే సిటీ జనాభా పెరిగినా ఎవరికీ ఇబ్బంది లేకుండా ఎవరి పని వాళ్లు చేసుకునే వీలు కలుగుతుంది. లేదంటే ఇదిగో ఇంకెన్నాళ్లైనా ఇలాగే ఉంటుంది.. హైదరాబాద్ లో చిన్న చినుకులకే వ్యవస్థ ఆగమైపోతోంది. కేవలం 2 సెంటీమీటర్ల వర్షపాతాన్ని తట్టుకునే డ్రైనేజీ వ్యవస్థ మన దగ్గర ఉంది. చాలా చోట్ల మురుగు నీళ్లు, వరద వెళ్లేందుకు ప్రత్యేక వ్యవస్థలు లేవు. రెండూ ఒకే ప్రవాహంలో వెళ్లడమే. అసలు హైదరాబాద్ పరిస్థితి వానాకాలంలోనే తెలుస్తుంది. సిటీలో 10 సెంటీమీటర్లకు పైగా ఏకధాటిగా వర్షం కురిస్తే అంతేసంగతి మరి. ఇది ఈ ఒక్కరోజులో జరిగింది కాదు. జనాభా విపరీతంగా పెరుగుతున్నా అందుకు తగ్గట్లు చర్యలు తీసుకోలేదు. ఎక్కడికక్కడ భవన నిర్మాణాలు పెరగడంతో ఫీడర్ చానళ్లు మూసుకుపోయాయి. చెరువులు, కుంటలు, ఫీడర్ చానెల్స్ ధ్వంసం కావడంతో నీళ్లన్నీ రోడ్లపైనే పారుతున్నాయి. హైటెక్ హంగులతో డెవలప్ అయిన మాదాపూర్, గచ్చిబౌలి ఏరియాల్లోనూ గంటకు రెండు సెంటీమీటర్ల వర్షపాతాన్ని మాత్రమే తట్టుకునే డ్రెయిన్స్ ఉన్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అందుకే ఎక్కడ రోడ్లపై వర్షం నీళ్లు నిలిచినా.. గంటల కొద్ది ట్రాఫిక్ జామ్ లు హైదరాబాద్ లో కామన్ అయ్యాయి. గంటలు గడిస్తే గానీ డెస్టినేషన్ చేరుకోలేని దుస్థితి. హైదరాబాద్ లో వస్తున్నదంతా నదీప్రాంత వరదే కాదు. అంతాకూడా అర్బనైజేషన్ ఎఫెక్టే అంటున్నారు. నగరీకరణ వరదలకు మరో ప్రధానకారణమంటున్నారు. హైదరాబాద్ అంటే లేక్ సిటీ అని పేరుండేది. ఒకప్పుడు సిటీకి నీటిని అందిస్తూ భూగర్భ జలాన్ని కూడా పెంచిన ఎన్నో చెరువులు ఇవాళ నీటితో కాక ఇళ్లతో నిండి ఉండడం చూస్తూనే ఉన్నాం. హైడ్రా అనే వ్యవస్థ వచ్చి అక్రమ నిర్మాణాలను కూల్చుతున్నదీ చూస్తున్నాం. అయితే ఇదే హైడ్రా స్పీడ్ నాలాల దాకా వస్తుందా అన్నది కీలకంగా మారింది. రాజధానిలో భూముల విలువ విపరీతంగా పెరగడంతో నాలాలు, చెరువులే రాజ మార్గంగా కబ్జా దార్లకు కనిపిస్తున్నాయి. దీంతో చెరువుల్లోకి వెళ్లాల్సిన వర్షపు నీరు రోడ్లపైకి, ఇండ్లల్లోకి చేరి నగరాన్ని ముంపు ముంగిట్లోకి తెచ్చాయి. 3700 కోట్ల రూపాయలతో పూర్తిస్థాయి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తామని గత ప్రభుత్వం ప్రకటించినప్పటికీ మురుగునీటిపారుదల వ్యవస్థ ఆధునీకరణ చేయడంలో మాత్రం విఫలమైంది. స్ట్రాటజిక్ నాలా డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ కూడా ఆశించినంత ఫలితం ఇవ్వలేదు. గ్రేటర్ హైదరాబాద్ విస్తీర్ణం 625 చదరపు కిలోమీటర్లు. జనాభా కోటి దాటింది. నగరంలో రోజూ 1400 మిలియన్ లీటర్ల మురుగు నీరు ఉత్పత్తి అవుతోంది. ఇందులో 700 మిలియన్ లీటర్ల మురుగు నీటిని జలమండలి ఎస్టీపీల్లో శుద్ధి చేస్తోంది. మిగతా మురుగు నీరు ఎలాంటి శుద్ధి ప్రక్రియ లేకుండానే సమీప చెరువులు, మూసీలో కలుస్తోంది. గ్రేటర్ పరిధిలో 1500 కిలోమీటర్ల మేర విస్తరించిన నాలాలపై వేలాదిగా అక్రమ నిర్మాణాలు ఉన్నాయి. ఈ నాలాలను సమూలంగా ప్రక్షాళన చేయాలంటున్నారు. విస్తరించాలి కూడా. నాలాల ఆధునీకరణ ఆవశ్యకతను ప్రజలకు అర్థమయ్యేలా వివరించడం, ఇందుకోసం రాజకీయ పార్టీలు, ఎన్జీఓల సహకారం తీసుకోవడం కూడా ముఖ్యంగానే మారింది. కానీ నాలాలపై అక్రమ నిర్మాణాలను కూల్చుదామంటే మొదట అడ్డొచ్చేది పొలిటీషియన్లే అంటున్నారు. ఎందుకంటే అక్కడ ఉండేది వారి ఓటర్లు.. లేదంటే వారి అనుచరగణం ఉండడమే కారణం. ఎక్కడ వ్యతిరేకత వస్తుందోనన్న ఉద్దేశంతో కూల్చివేతలకు ఇన్నాళ్లూ వెనుకడుగు వేశారు. కానీ ఇకపై సిటీలో సీన్ ఎలా ఉంటుందన్నదే చూడాలి,ప్రజలకు మేలు జరిగే పని కావాలంటే పాలకుడు పకడ్బందీగా ఉండాలి. కఠిన నిర్ణయాలైనా తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలి. అందరినీ ఒప్పించాలి. మెప్పించాలి. అప్పుడే సమస్యల నుంచి శాశ్వత విముక్తి దొరుకుతుంది. హైదరాబాద్ లో చెరువుల ఆక్రమణలపై ప్రస్తుతం హైడ్రా దూకుడు పెంచింది. అలాగే నాలాల పరిస్థితి ఏంటన్న ప్రశ్నలు వస్తున్నాయి. వరద నీటిని మురుగునీటిని తరలించే నాలాలు అంతకంతకూ కుంచించుకుపోయాయి. వాటిపై అక్రమ నిర్మాణాలు వెలిశాయి. దీంతో కాస్త గట్టిగా వర్షం పడితే నాలాలు పొంగి, రోడ్లు, లోతట్టు కాలనీలను ముంచెత్తుతున్నాయి.

# చెన్నకేశవస్వామి ఆలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఎస్పి వెంకటేశ్వర రావు

వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలంలో, శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ దేవస్థాము నందు సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం సందర్భంగా, ముఖ్యఅతిథిగా డి.ఎస్.పి వెంకటేశ్వరరావు, సీఐ రాంబాబు, ఎండోమెంట్ ఆఫీసర్లు, మరియు పెద్దమందడి గుడి కమిటీ మెంబర్స్,లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. సీసీ కెమెరా ఓపెనింగ్ కు ముఖ్య అతిథిగా, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వర రావు, సిఐ రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసుతో సమానమని, ముఖ్యంగా పెద్దమందడి మండల కేంద్రంలో చెన్నకేశవ స్వామి దేవాలయంలో, సీసీ కెమెరాల ఏర్పాటు విషయంలో ఎండోమెంట్ ఆఫీసర్లు, పెద్దమందడి గుడి కమిటీ మెంబర్సు, కలిసి ముందుకు రావడం అనేది చాలా గొప్ప విషయం అని అన్నారు. నిఘా నేత్రాలు ఇప్పటినుంచి పని చేస్తున్నా, దేవాలయ భద్రత ఏర్పాట్లను ఎప్పటికప్పుడు దేవాలయ కమిటీ మెంబర్స్ పర్యవేక్షించడం జరుగుతుందని డీఎస్పీ వెంకటేశ్వర రావు అన్నారు. నిఘా నేత్రాలు ఉన్నచోట సరిగా పనిచేయకపోవడంతో నిందితులను గుర్తించడం పోలీస్ వాళ్ళకు సవాల్ గా మారుతుంది అని, ఫలితంగా కేసులు నెలలు, ఏళ్ల తరబడి పెండింగ్లో ఉంటున్నాయని అన్నారు. నూతనంగా ప్రారంభించిన నిఘా నేత్రాల విషయంలో దేవాలయ



కమిటీ మెంబర్స్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉండాలని సూచించారు. గణేష్ ఉత్సవ కమిటీ మెంబర్స్ లకు డీఎస్పీ పలు సూచనలు, సలాహాలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి ఉత్సవాల్లో పాల్గొనవద్దని, మట్టి వినాయకులను మాత్రమే పెట్టాలని, అల్లర్ల కు, గొడవల కు తావు లేకుండా చూసుకోవాలని, గణేష్ ఉత్సవ కమిటీ మెంబర్లకు జాగ్రత్తలు, సలహాలు,సూచనలు చెప్పడం జరిగింది. కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాంబాబు గారు మాట్లాడుతూ, గొడవలు, దాడులు, దొంగతనాలు, యాక్సిడెంట్లు, ఇటీవల పెరిగిపోతున్నాయని, ఆయా కేసుల్లో నిందితులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు కీలకంగా ప్రధాన సాక్షిగా ఉన్నాయని, క్రైమ్ స్పాట్ గా పేరు ఉన్న ప్రాంతాల్లో



నిఘా నేత్రాలు లేకపోవడం, నిందితులను గుర్తించేందుకు పోలీసులు శ్రమించాల్సి వస్తుందని కొత్తకోట సిఐ రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన, దేవాలయ శాఖ మెంబర్స్, ఎండోమెంట్స్ ఆఫీసర్లను అభినందించడం జరిగింది. చెన్నకేశవ స్వామి ఆలయంలో నిఘా నేత్రాలు ఏర్పాటు విషయంలో, దేవాలయ కమిటీ మెంబర్స్ ను అభినందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో, సింగిల్ విండో అధ్యక్షుడు పి. విష్ణువర్ధన్ రెడ్డి, పెద్దమందడి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఈ.శివ కుమార్, మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి, టైలర్ రవి, స్కూల్ మాజీ చైర్మన్, ఎస్.రాఘవేంద్ర, ఏ.స్వామి, నీలం రవి, పల్లె సత్యనారాయణ, పల్లె రాములు, ఈ.రవన్, కృష్ణయ్య, వాకిటి నాగభూషణం, వాకిటి నరేష్, వాకిటి రమేష్, గొడుగు రాజు, ప్రవీణ్ కుమార్ రెడ్డి, గ్రామస్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరు

### ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదు
### నిబంధనల పేరుతో రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం
### రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్తారు
### రైతు ధర్నాలో నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి

ములుగు, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరని ములుగు మాజీ జడ్పీ చైర్ పర్సన్, బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి బడే నాగజ్యోతి అన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర






అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పిలుపుమేరకు ఆమె ములుగు జిల్లా కేంద్రంలో రైతు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ములుగు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై పార్టీ శ్రేనులు, రైతులతో కలిసి బైఠాయించి రైతు ధర్నా కార్యక్రమం నిర్వహించి అక్కడినుండి జాతీయ రహదారి పై ర్యాలీగా వెళ్లి ములుగు జిల్లా కలెక్టర్ కు రైతు రుణమాఫీ విషయమై మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు రైతుల రెండు లక్షల రుణమాఫీ డిసెంబర్ 9 లోగా పూర్తి చేస్తానని చేతకాని హామీ ఇచ్చి గద్దె నెక్కారని ఆమె ఆరోపించారు.

ఇప్పటివరకు కనీసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులలో 45 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు పూర్తి రుణమాఫీ చేస్తే అది రైతులకు అందరికీ చేసినట్టు అవుతుందా అని ఆమె ప్రశ్నించారు. రైతుకు రుణం ఇచ్చే రోజున లేని నిబంధనలు రుణం మాఫీ చేసేటప్పుడు ఎందుకు అడ్డుస్తున్నాయన్నారు. ఉద్దేశ పూర్వకంగానే నిబంధనల పేరుతో రైతుల రుమాఫీని ఎగ్గొట్టే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆమె దుయ్య పట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురిగాక తప్పదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు సరైన గుణపాఠం ప్రభుత్వానికి చెప్తారని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 41 లక్షల మంది రైతులలో కనీసం సగం మంది రైతులకు కూడా రుణమాఫీ కాకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందు నాయక్, ములుగు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్,కంద కట్ల సారయ్య, భూక్య జంపయ్య, పోరిక విజయరాం నాయక్, దాసరి రమేష్, ఆరేందుల కుమార్, మాచర్ల ప్రభాకర్, జనారపు శ్రీను, గద్దమీద భాస్కర్, గండి కుమార్, ఆకు తోట చెంద్ర మౌళి, ముడతనపెల్లి మోహన్, ఆదిరెడ్డి, కవ్వం పెల్లి బాబు, రాజా హుస్సేన్, అమర్ సింగ్, మోర రాజన్న, అంకుస్, అంకుస్, అన్న తిరుపతి, అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, క్రియాశీల కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిఎఫ్ఆర్డిఎ ఆధ్వర్యంలో అవుట్ రిచ్ ప్రోగ్రాం

### - అటల్ పెన్షన్ యోజన స్కీమ్ పై అవగాహన కార్యక్రమం
### - మన పొదుపే మనకు రక్షణ
### - వెయ్యి నుండి 5వేల వరకు పెన్షన్
### - పిఎఫ్ఆర్డిఎ, ఏజీఎం, వినాయక్

వరంగల్ జిల్లా, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): గురువారం వరంగల్ జిల్లా డిసిసి బ్యాంక్ ఆడిటోరియంలో పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో అటల్ పెన్షన్ యోజన పథకంపై ఔట్ రిచ్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా యూనియన్ లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పిఎఫ్ఆర్డిఎ ఏజిఎం వినాయక్ హాజరై మాట్లాడుతూ అటల్ పెన్షన్ యోజన అనేది మన సామాజిక భద్రత, ఈ పథకంలో జాయిన్ కావడానికి 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వయసుగల వారు అర్హులే, కానీ ఇన్కమ్ టాక్స్ కట్టే వారు మాత్రం ఈ స్కీంలో అవకాశం లేదు అని అన్నారు. అదేవిధంగా ఇప్పుడున్న పరిస్థితులలో ప్రతి వ్యక్తికి పెన్షన్ అనేది అత్యవసరమైన అవసరం, ఎందుకంటే ప్రస్తుత సమాజంలో డబ్బులు ఉన్నవారికి మాత్రమే సమాజంలో గుర్తింపు ఉంది, ఇది యవ్వనంలో ఉన్నప్పుడు మాత్రమే మన దగ్గర ఆదాయం ఉంటుంది కాబట్టి ఆ గౌరవం దక్కుతుంది, మనం 60 సంవత్సరాలు దాటిన తర్వాత వృద్ధాప్యం వస్తుంది అప్పుడు మనం ఏం పని చేయలేక మన కుటుంబ సభ్యుల పైన ఆధారపడాల్సి వస్తుంది, అప్పుడు వృద్ధాప్యంలో ఉన్న వారి ఆర్థిక పరిస్థితులను గమనించినట్లయితే చాలా దీనమైన పరిస్థితి ఉంటుంది,



కనీసం ఏదైనా అనారోగ్య సమస్య వస్తే వారిని పట్టించుకునే వారు ఉండరు, ఇతనికి ఆదాయం ఉండదు కాబట్టి అతని భార్య కూడా ఇతని ఆదాయం పైనే ఆధారపడి ఉంటుంది కాబట్టి ఆ భాగస్వామి పరిస్థితి కూడా చాలా కష్టంగా ఉంటుంది, ఈ పరిస్థితులలో వీరికి అగౌరవంతో పాటు పట్టించుకునే నాధుడు ఉండడు కాబట్టి మనం యవ్వనంలో ఉన్నప్పుడు ఈ పాలసీలో డబ్బులు మనం దాచుకున్నట్లయితే మనం బ్రతికున్నంత కాలం వెయ్యి రూపాయల నుండి 5వేల రూపాయల వరకు పెన్షన్ వస్తూ ఉంటుంది, దీని ద్వారా సుఖమైన జీవితాన్ని గడపవచ్చు, అంతే కాకుండా ఈ పాలసీ తీసుకున్న వ్యక్తి మరణించినట్లయితే వారి జీవిత భాగస్వామికి అప్పటివరకు చెల్లించిన పూర్తి సొమ్మును పెన్షన్ రూపకంగా ఆవిడ కూడా వర్తింప చేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా నామినీ కూడా చనిపోయినట్లయితే వారి పిల్లలకు అప్పటివరకు చెల్లించిన మొత్తాన్ని ఒకేసారి వారి పిల్లలకు అందించడం జరుగుతుంది. ఇప్పటివరకు ఈ పథకంలో దేశవ్యాప్తంగా 6.8 కోట్ల మంది ప్రజలు

భాగస్వాములైనారు, ఈ పథకం 2015 సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ పథకంలో పెన్షన్ పొందడానికి 2015లో జాయిన్ అయిన వ్యక్తి 2035 సంవత్సరంలో మొదటి పెన్షన్ దారుగా ఉంటారని తెలియజేశారు. కాబట్టి తక్షణమే ఈ స్కీమ్ లో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

ముఖ్యంగా ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి బ్యాంకు రోజుకు ఒక ఖాతాను తెరిచినా అతి కొద్ది రోజులలోనే 100శాతం టార్గెట్ ను సాధించగలుగుతామని, ముఖ్యంగా వారికి ఆర్థిక భరోసాను కల్పించినవారం అవుతామని తెలియజేశారు. ముఖ్యంగా ఈ అటల్ పెన్షన్ యోజన పథకం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పథకమని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎస్ బి ఐ, లీడ్ బ్యాంక్ మేనేజర్ భూపాలపల్లి, తిరుపతి, నాబార్డ్ డి డి ఎం చంద్రశేఖర్, కెనరా బ్యాంక్ డిఎం శ్రీనివాస్, డి ఎం సి మెప్మా రేణుక, మరియు యూనియన్ బ్యాంక్, ఎస్బిఐ, కెనరా, సి ఎఫ్ ఎల్ సెంటర్స్, బీసీ పాయింట్స్ తదితరులు పాల్గొన్నారు. ఈ పెన్షన్ లో ప్రజలకు అవగాహన కల్పించి భాగస్వామ్యం చేయడానికి గల కారణమైన వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ (విడ్స్) ఏరియా కోఆర్డినేటర్ దయాకర్ కి పిఎఫ్ ఆర్ డి ఏ ఆధ్వర్యంలో చిరు సత్కారం చేయడం జరిగింది.



# పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్

ములుగు జిల్లా, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): రాబోవు గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓ లు, గ్రామ పంచాయితిల సెక్రటరీలు, గ్రామపంచాయతీ ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలలో ఓటరు జాబితాను రూపొందించడం పట్ల ఎన్నికలు నిర్వహించే అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో రూపొందించిన ఓటరు



జాబితా ఆధారంగా గ్రామపంచాయతీ ఓటర్ లిస్టు తయారు చేయడం జరుగుతుందని, ఎన్నికల సంఘం అధికారిక వెబ్ సైట్ టి – పోల్ లో గ్రామపంచాయతీ ఓటర్ జాబితా నుండి వార్డుల వారిగా మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఎన్నికలు విధులు నిర్వహించనున్న ప్రతి ఒక్కరు ఎలెక్షన్ పనులను నిబద్ధతతో, ప్రణాళిక బద్ధంగా చేసేందుకు పూర్తి అవగాహన పెంపొందించు కోవాలని, ఎట్టి పరిస్థితులలో పొరపాట్లు జరగకుండా %ు-ూశీశ్రీశ్రీ% లో ఓటర్ లిస్ట్ మెర్జింగ్ జాగ్రత్తగా చేయాలనీ, నిర్లక్ష్యం వహిస్తే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓ లు, గ్రామ పంచాయతీల కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన దివ్యాంగులందరికీ ఉపకరణాలు అందబడతాయి

## స్వర్ణలత లెనిన జిల్లా సంక్షేమ అధికారిణి



ములుగు, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): రెండవ రోజు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆలీంకో హైదరాబాదు వారి సహకారంతో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను గుర్తించుట కొరకు శిబిరాన్ని గ్రామపంచాయతీ పసర గ్రామం నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్వర్ణలత లెనిన జిల్లా సంక్షేమ అధికారిని ములుగు హాజరై మాట్లాడుతూ గోవిందరావుపేట, తాడువాయి ప్రాంతాలకు చెందిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను అందించుట కొరకు అవసరమైనటువంటి సహాయ ఉపకరణాలను గుర్తించేటకై రెండవ రోజు శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దివ్యాంగులు దూర ప్రాంతాల నుండి రావడం వారికి ఇబ్బంది అవుతుందని వారి సౌకర్యార్థమై రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా జిల్లాలో ప్రత్యేకంగా మూడు క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని, ములుగు, పసర, ఎటునాగారం ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి శిబిరాలను ఉపయోగించుకొని దివ్యాంగులు అందరూ హాజరై వారికి అవసరమైనటువంటి సహాయ ఉపకరణాలను పొందాలని తెలిపారు. ఈ శిబిరంలో అర్హులైన దివ్యాంగులు అందరికీ అవసరమైనటువంటి పరికరాలను గుర్తించి ఆలెంకో సంస్థ ద్వారా వారికి అందివ్వడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా జవహర్ రెడ్డి ఎంపీడీవో గోవిందరావుపేట మాట్లాడుతూ ఈరోజు ఈ శిబిరానికి గోవిందరావుపేట, తాడ్వాయి మరియు ఇతర ప్రాంతాలనుండి దివ్యాంగులు రావడం జరిగిందని, సమీకరించడానికి సహకరించిన టువంటి అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరానికి హాజరు కాలేకపోయిన వారు రేపు ఏటూరునాగారంలో మరొక శిబిరం ఉందని దానికి హాజరుకావాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలీంకో సంస్థ ప్రతినిధి ఆశిష్ మాట్లాడుతూ దివ్యాంగులు 40 శాతం వైకల్యం పైబడినటువంటి వారికి మరియు 80శాతం వైకల్యం పైబడినటువంటి వారికి ప్రత్యేకంగా గుర్తించి వారి వారి అవసరాలను బట్టి వారికి రకరకాల సహాయ ఉపకరణాలను నిర్ణయించి అందివ్వడం జరుగుతుందని తెలిపారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే రేవూరి



పరకాల, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): గురువారం పరకాల పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ల్యాబ్ లను పరిశీలించారు. పాలిటెక్నిక్ కళాశాల ఉపాధ్యాయుల యొక్క హాజరు పట్టిక,విద్యార్థుల యొక్క హాజరు పట్టికను పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి కళాశాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. కళాశాలలో విద్యా ప్రమాణాలు పాటించాలని, నాణ్యతతో కూడిన గుణాత్మక విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పాలిటెక్నిక్ కళాశాలలో ఎన్ని కంప్యూటర్లు అవసరం అని, కంప్యూటర్లు



త్వరలో వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. కళాశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కళాశాల ఆవరణలోప్లాంటేషన్ పై దృష్టి పెట్టాలి అని తెలిపారు. సెప్టెంబర్ 3వ శనివారం పరకాల లో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, పూర్వ విద్యార్థులు జాబ్ మేళాను ఉపయోగించుకొనేలా విస్తృత ప్రచారం నిర్వహించండి. సాంకేతిక విద్యను అందరికి అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ పరకాల యొక్క ఆశయం విద్యార్థులను ఉత్తమ ఇంజనీర్లుగా తీర్చిదిద్దాలని వారిని దేశ సమగ్ర అభివృద్ధిలో కీలక భాగస్వాములుగా చేయాలన్నారు.

# కాంగ్రెస్ రైతు రుణమాఫీ పెద్ద మోసం

## చల్లా ధర్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే



పరకాల, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): రైతు రుణమాఫీపై మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని, రైతులను మోసం చేయడం కాంగ్రెస్ కి కొత్తేమి కాదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. రుణమాఫీ పై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రణం చేసేందుకు, అన్నదాతకు అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు పరకాల పట్టణంలోని అంబెడ్కర్ సెంటర్లో పరకాల, నడికూడా మండలాలు మరియు పరకాల పట్టణానికి చెందిన రైతులతో కలిసి రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేశారన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో చెప్పింది 40 వేళా కోట్లు,ఎస్ ఎల్ బి సి లో చెప్పింది 49 వేల 500 కోట్లు, కేబినెట్ లో చెప్పింది 30 వేల కోట్లు, మొన్న ప్రకటించింది 17900 కోట్లు,కానీ ఇప్పటివరకు రైతులకు చేరింది కేవలం 7500 కోట్లు మాత్రమేనని తెలిపారు. ముందు చెప్పిన రైతుల లెక్క మాత్రం 47 లక్షలు రుణమాఫీ చేసింది మాత్రం 17934 కోట్లు 22 లక్షల రైతులకు మాత్రమే మిగతా రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి మొత్తం రుణమాఫీ చేశామని డ్యాన్సులు చేస్తారు,ఇంకా రుణమాఫీ పూర్తి కాలేదని మంత్రులు చెప్తారు. ఈ పొంతనలేని మాటలతో రైతులను మళ్ళీ మోసం చేయాలని చూస్తే రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఇప్పటికే రైతుబంధు ఎగ్గొట్టారు, అదే తరహాలో రుణమాఫి కూడా ఎగ్గొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదటి సారి చేసిన లక్ష రుణమాఫీలోనే 35 లక్షల మంది రైతులకు 17 వేల కోట్లు మాఫీ చేసింది.మరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీకి 18 వేల కోట్లు మాత్రమేనా అని ప్రశ్నించారు. ఈ ఒక్క మాట చాలు కాంగ్రెస్ చేసిన మోసం ఏంటో చెప్పడానికి. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతు రుణమాఫీ, రైతుబంధు ద్వారా లక్షా రెండు వేల కోట్లు పారదర్శకంగా రైతుల ఖాతాల్లో జమచేస్తుందని గుర్తు చేశారు. రేషన్ కార్డు, ప్రభుత్వ ఉద్యోగం, ఇన్కమ్ టాక్స్, పాస్ బుక్కులో పేర్లు లేవంటూ కుంటూ సాకులు చెబుతూ, కొర్రీలు కోతలు పెట్టి అన్నదాతలను నిండా ముంచింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. బ్యా%శీ%కుల చుట్టూ అధికారుల చుట్టూ రైతులు తిరగలేక అటు వ్యవసాయ పనులు చేసుకుంటూ ఆగమతున్నారు. రైతు భరోసాను ఎత్తగొట్టి రైతు రుణమాఫీ పేరుతో రెవెఅంత్ రెడ్డి చేసిన డ్రామా పేలయ్యింది.

కాంగ్రెస్ చేతిలో దగాపడ్డ రైతన్నలు తిరగబడటానికి సిద్ధంగా ఉన్నారు. రేపటి నుండి కాంగ్రెసోళ్లు ఊళ్ళల్లో తిరగలేని పరిస్థితి ఉన్నటుందన్నారు.అసలు ఈ ప్రభత్వానికి రుణమాఫీ ఎంత అయ్యిందో తెలుసా..? లేదా..? ఇప్పటికైనా ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షలు రుణమాఫీ అయ్యేదాకా ఆగేది లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మెడలు వంచి రుణమాఫీ చేయిస్తాం. స్థానిక ఎమ్మెల్యేకి నియోజకవర్గ రైతులపైన నిజంగా ప్రేమ ఉంటే నియోజకవర్గంలో ఇంకా రుణమాఫీ కానీ రైతుల జాబితా సిద్ధం చేసి వెంటనే రుణమాఫీ చేయించాలని సూచించారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయ ఆవరణలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనిషి మనుగడకు మొక్కలు చాలా అవసరమని అన్నారు. మొక్కల ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఒక్కరు తమ, తమ జీవితంలో జరిగే శుభకార్యాలకు గుర్తుగా తప్పకుండా ఒక మొక్కను నాటాలని సూచించారు. మొక్కలు తగ్గిపోవడం వల్ల వాతావరణంలో మార్పులు వస్తున్నాయని మొక్కల ఆవశ్యకతకు తెలియచేసేందుకే నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఐడిఓసి కార్యాలయ ఆవరణలో విరివిగా మొక్కలు నాటాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డీవో నరేష్, అదనపు డిఆర్డీవో వసుమతి మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలికల రెసిడెన్షియల్ విద్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కలెక్టర్



గణపురం, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): గణపురంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్, వంట సామాన్లు భద్రపరిచే గది, విద్యార్థుల డార్మెటరీ, విద్యార్థులకు భోజన సౌకర్యం, క్లాస్ రూమ్స్ పరిశీలించారు. 6వ తరగతి విద్యార్థి మహంతి స్వస్య తో లెక్కలు చేపించి గుడ్ బాగా చేశావని అభినందించి భవిష్యత్తులో ఏం అవుతావని అడుగగా తాను డాక్టర్ కావాలని అనుకుంటున్నానని చెప్పగా కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు చినంతనం నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకుని బాగా చదువుకోవాలని సూచించారు. వసతి గృహం నిర్వహణ బాగుందని ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. 5 నుండి 9వ తరగతి వరకు ఇక్కడ బాలికలకు విద్యాబోధన జరుగుతున్నదని తెలిపారు. మొత్తం 381 మంది బాలికలు విద్యనభ్యసిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకుని మరమ్మత్తులు నిర్వహణకు ఇంజనీరింగ్ అధికారుల ద్వారా పర్యవేక్షణ చేయించి అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కిచెన్ ఫ్లోరింగ్, మంచినీటి ట్యాంక్, ఆర్వో ప్లాంట్, ప్రహరీ, కంప్యూటర్ లాబ్, అదనపు తరగతి గదులు తదితర సౌకర్యాలు కల్పించాలని ప్రిన్సిపల్ చేసిన విజ్ఞప్తిని పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. క్రమం తప్పక విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా విద్యార్థులు వ్యక్తి గత పరిశుభ్రత పాటించే విధానంగా అవగాహన కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వంటలు ఎలా ఉన్నాయంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి వసతిగృహ సందర్శన రిజిస్టర్ లో సంతకం చేశారు. అంతకు ముందు విద్యార్థులతో కలిసి విద్యాలయం ఆవరణలో మొక్కలు నాటి, విద్యార్థులు, సిబ్బంది ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నరేష్ తహసిల్దార్ మురళీధర్ రావు, ఎంపీడీవో భాస్కర్, ప్రిన్సిపల్ స్వప్న తదితరులు పాల్గొన్నారు

# పార్టీలు వేరైనా పంతం ఒక్కటే కావాలి

## మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్



గీసుగొండ, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): రానున్న స్థానిక ఎన్నికలలో ముదిరాజ్ లు ఏ పార్టీల్లో ఉన్న ఒకే పంతంతో ముందుకు పోవాలని అది రిజర్వేషన్ సాధనే కావాలని అందుకోసం అన్ని పార్టీల నాయకులు అందరి గెలుపు కోసం పని చేయాలని మెపా తెలంగాణ (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం) వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. వరంగల్ జిల్లా కొమ్మాలలో మెపా గీసుగొండ మండల అధ్యక్షులు ఎంబాడి రాము అధ్యక్షతన జరిగిన సమావేశంలో పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో లో చేర్చిన రిజర్వేషన్ అంశంను తెలంగాణ ప్రభుత్వం రానున్న స్థానిక ఎన్నికలలోపే పరిష్కరించాలని అందుకు రాష్ట్రం లో వివిధ పార్టీల్లో ఉన్న అన్ని ముదిరాజ్ నాయకులు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు, సున్నం కొమ్మాలు విజయ్, కాటబోయిన సంపత్, అశోక్ వేణు, రాజు, శ్రీకాంత్, నిమ్మకాయల రాజు కోటేశ్వర్ పెండ్యాల రాజు, గీకురు శ్రీను, బయ్య నవీన్,సురేందర్, వెంకట్రం నర్సయ్య,లింగయ్య ముదిరాజ్, సున్నం ఆదిరెడ్డి ముదిరాజ్ లు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆర్థిక చేయూత



నేరేడుచర్ల, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జానలదిన్న గ్రామస్తురాలు నేరెళ్ల ప్రమీల గత మూడు సంవత్సరాలుగా అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఉన్న తనకు నెలకు సరిపడు కిరాణం మరియు కూరగాయలు పండ్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు రామస్వామి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎప్పుడు పేదవారికి మరియు ఆపదలో ఉన్న వారికి సహాయ సహకారాలు అందిస్తుందని సేవా కార్యక్రమంలో అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని ఆర్జిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి క్లబ్ కోశాధికారి షేక్ యూసుఫ్ క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథం మరియు గ్రామస్తులు తక్కెళ్ళ నాగార్జున, బోయ పవన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి మత్స్యకార సంఘం సభ్యుల చేయుత



పెబ్బేరు, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం శాఖాపురం గ్రామానికి చెందిన తెలుగు పెంచికాలపాడు కృష్ణయ్య అనారోగ్యంతో మంగళవారం అకాల మరణం చెందారు. వారూ బీదరికంతో ఉండటంతో మృతుడు కుటుంబ సభ్యులకు పెబ్బేరు మత్స్యకార సంఘం సభ్యులు 9వేల రూపాయలు మృతుని కుటుంబానికి శాఖాపురం మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం మండల అధ్యక్షుడు గోల్డ్ బాలస్వామి, గ్రామ అధ్యక్షుడు కురుమూర్తి, గోనెల సహదేవుడు, చింతకాయల భీముడు, సొప్పరీ బీచుపల్లి, యువజన సంఘం అధ్యక్షుడు సంగనమోని శ్రీనివాసులు, భరత్, చెన్నయ్య, ఎల్లయ్య, నారాయణ, సంద కేశవులు, మదన్న తిరుపతయ్య మరియు జ్యోతిరావు పూలే యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు కుటుంబానికి కొండా మురళీధర్ రావు ఆత్మీయ పరామర్శ



వరంగల్, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): వరంగల్ ప్రెస్ క్లబ్ లో సీనియర్ జర్నలిస్టు తిరుపతి రెడ్డి మృతదేహానికి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. తిరుపతి రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తిరుపతి రెడ్డి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబానికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు.

# గ్రామ గ్రామాన కోరలు చాచిన గుడుంబా..

## మహిళల ఆవేదన

**- కొరవడిన ఎక్సైజ్ నిఘా.. మద్యం మత్తులో యువత..!**
**- రోడ్డున పడుతున్న కుటుంబాలు**
**- గుడుంబాని అరికట్టడంలో విఫలం అవుతున్న అధికారులు**



పాలకవీడు, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): సూర్యపేట జిల్లాలోని పాలకవీడు మండల పరిసర ప్రాంతాల్లో గుడుంబా రక్కసి చాపకింద నిరులా విస్తరిస్తోంది. కొన్నేళ్లుగా లేదని మండలం ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో నేడు మెల్లమెల్లగా గ్రామాల్లో విస్తరిస్తోంది. మూసి నది పరివాహక ప్రాంతాలే అడ్డాగా తయారీ దారులు రెచ్చిపోతు తయారుచేస్తూ విక్రయిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గుప్పుమంటున్న గుడుంబా మహమారి కాటుకు సామాన్యులు విలవిలలాడుతున్నారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పరిసర ప్రాంతాలలో గుడుంబా ఏరులై పారుతుంది అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధిత మద్యన్ని గుడుంబా అమ్మకాలను నిర్మూలిస్తామని పేర్కొంటున్నప్పటికీ అధికారులు మాత్రం ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చలేక పోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పాలకవీడు మండల కేంద్రం లోని పరిసర ప్రాంతాలలో విచ్చలవిడిగా గుడుంబా తయారీ జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇక్కడ



తయారవుతున్న గుడుంబాను చుట్టుపక్కల ప్రాంతాలకు అమ్ముకుంటూ కాసులు గడిస్తున్నారు. గుడుంబా వ్యాపారులు యువత పేద ప్రజలను టార్గెట్ చేసుకొనీ విచ్చలవిడిగా గుడుంబా అమ్మకాలు కొనసాగుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. యువత గుడుంబా మత్తుకు బానిసలు అవుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుడుంబా మహమ్మారికి జీవితాలు బలి అవుతుంటే ఎక్స్చేంజ్ శాఖ అధికారులు గుడుంబాను అరికట్ట లేకపోవడానికి కారణాలు ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విస్తృతంగా తనిఖీలు నిర్వహించి గుడుంబా అమ్మకాలు నిర్వహించిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసి చూడనట్లు వివరించడానికి గల కారణాలు ఏమిటని పలువురు చర్చించుకుంటున్నారు. అధికారులు ఎప్పుడో ఒకసారి ఒక 50 లీటర్లు 100 లీటర్లు బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి మొత్తం గుడుంబా వ్యవస్థను నిర్మూలించినట్లుగా చెప్పుకోవడం తప్ప గుడుంబా వ్యవస్థపై నిర్దిష్టమైన చర్యలు తీసుకున్న దాకాలాలు లేవని స్థానికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాలకవీడు మండల పరిసర ప్రాంతాల్లో అసలు గుడుంబా వ్యవస్థ లేదన్నట్లుగా అధికారులు వ్యవహరిస్తుండటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ అధికారులు గుడుంబాలు నిర్మించడానికి కంకణం కట్టుకొని ఉంటే స్థానిక ప్రాంతాల్లో గుడుంబా వ్యాపారం ఏ విధంగా సాగుతుంది అనే ప్రశ్నల సైతం లేకపోలేదు. అధికారులు గుడుంబాను అరికట్టాలనుకున్న వారు అరికట్టలేని పరిస్థితుల్లో గుడుంబా వ్యాపారం సాగుతుందా..? అనే స్థానికులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు గుడుంబా నిర్మూలన పై ప్రత్యేక దృష్టి సాధిస్తూ ప్రజల జీవితాలు ఆగం కాకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు

### ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నాం

**ఎక్సైజ్ సీఐ జిన్నా నాగార్జున రెడ్డి**

నిషేధిత గుడుంబా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి అన్న ఆరోపణలపై హుజూర్నగర్ ఎక్సేంజ్ సీఐ జీన్నా నాగార్జున రెడ్డి ను తీన్మార్ ప్రతినిధి వివరణ కోరగా సిఐ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేని మద్యం గుడుంబా నిషేధించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని ఈ మేరకు ఎప్పటికప్పుడు పాలకవీడు మండల పరిసర ప్రాంతాల్లోని గుడుంబా స్థావరాలు పై దాడులు నిర్వహిస్తూనే ఉన్నాం గుడుంబా స్థావరాలను ధ్వంసం చేస్తున్నాం ఎవరైనా నిషేధిత గుడుంబా తదితర మద్యం తయారీ అమ్మకాలు చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని గ్రామంలో ఉండే ప్రజల సైతం ఈ విషయంపై అవగాహన కలిగి ఉంటూ గుడుంబా నిర్మూలనకు సహకరించాలన్నారు. నిషేధిత మద్యం గుడుంబా గురించి సమాచారం వస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటాం అని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.



# శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ని కలిసిన జిల్లా ముదిరాజ్ నేతలు



భూపాలపల్లి, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ని హనుమకొండ లోని తన నివాసంలో భూపాలపల్లి ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందించారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి జిల్లా ఉపాధ్యక్షులు కిష్టస్వామి, సాదా మల్లయ్య, గణపురం మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య, దానవేణి రాములు,పుట్ట మొగిలి, జక్కుల కుమార్ ,మారబోయిన ధనుంజయ్ మత్స్యశాఖ డైరెక్టర్లు బండి భద్రయ్య, బోయిని తిరుపతి నాయకులు దేవునూరి కుమార్,జంగా రమేష్,పిట్టల కేశవులులి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని దంపతులు

హనుమకొండ, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని నీలిమ - రాజేందర్ రెడ్డి పుణ్య దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా గురువారం హనుమకొండ అదాలత్ జంక్షన్ లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని దర్శించుకున్నారు.



# వసతి గృహాలలో పరిశుభ్రత నిర్వహణ అంశాలపై సమావేశం

మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సంబంధిత అధికారులతో కలిసి, విషజ్వరాలు, సానిటేషన్, వసతి గృహాలలో పరిశుభ్రత నిర్వహణ, తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్స్ మండల స్థాయిలో వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్స్, ఎంపీఓలు, సంబంధిత సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ జిల్లాలో నాలుగు మున్సిపల్ పరిధి, గ్రామస్థాయిలలో విష జ్వరాలు డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది గ్రామస్థాయిలో ఉన్న ప్రతి ఉద్యోగులు సమన్వయంతో కలిసి పని చేయాలని, ఆదేశించారు, జిల్లాలోని ఎస్సీ, ఎస్టి, బిసి,ట్రైబల్ వెల్ఫేర్, మైనారి, కస్తూరిబా, మోడల్ స్కూల్స్, అన్ని వసతి గృహాలలో విద్యార్థిని, విద్యార్థులకు ప్రతి (15) రోజులకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించి విష జ్వరాలు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన కల్పించాలని, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు క్రమం తప్పకుండా శుభ్రం చేస్తూ ఉండాలని, మండల ప్రత్యేక అధికారులు నిత్యం వసతి గృహాలను తనిఖీ చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో అంగన్వాడి, ఆశ కార్యకర్తలు ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించి, ప్రతి ఒక్కరి నీ చైతన్య పరచాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయని అవగాహన కల్పించాలన్నారు. విష జ్వరాలు, సీజనల్ వ్యాధులపై సమాచారం కోసం ప్రజల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ డిఎంఅండ్ హెచ్ఓ కార్యాలయంలో ఏర్పాటు



చేయడం జరిగింది.

**కంట్రోల్ యూనిట్**
**96766 21992**

ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడాలని సూచించారు. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలు, వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు షెడ్యూలు ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా మండల ప్రత్యేక అధికారులు నిత్యం తనిఖీలు నిర్వహించాలని, అట్టి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మురళీధర్, డిఇఓ రామారావు, సిపిఓ సుబ్బారావు, ట్రైబల్ వెల్ఫేర్ డిడి సైదా, జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి, బి.సి సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, మండలాల నుండి మున్సిపల్ కమిషనర్లు, వసతి గృహాల ప్రిన్సిపాల్స్, ఎంపీడీవోలు, వైద్యాధికారులు, ఎంపీ వోలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# రుణమాఫీ పేరుతో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం



### రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

తాడ్వాయి, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని 163 జాతీయ రహదారిపై బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య ఆత్మ చైర్మెన్ దుర్గం రమణయ్య ల ఆధ్వర్యంలో రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా దుర్గం రమణయ్య మాట్లాడుతూ ఈ రోజు ఆరు గ్యారెంటీల మోసపూరితమైన వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులని ఘోరంగా మోసం చేసిందని అన్నారు. కనీసం సగం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా పేరుతో రైతుబంధు వేయకపోగా, రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని పదే పదే చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు వ్యవసాయం కోసం రుణం తీసుకున్న రైతు రుణమాఫీకి ఆంక్షలు పెట్టడం దారుణమని పేర్కొన్నారు. అలాగే రుణమాఫీ పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎటువంటి స్పష్టత లేకపోవడం విడ్డూరం. రుణం తీసుకు న్నరైతులు వడ్డీలు ఎలా చెల్లించాలి. అనే విషయా లు కూడా ఏ బ్యాంకర్స్ కు ఇప్పటివరకు సరైన గైడ్ లైన్స్ లేవు. 2018 డిసెంబర్ 12 తర్వాత 2023 డిసెంబర్ 9 కి ముందు ఈ మధ్యలో తీసుకున్న రైతులకే నేను రుణమాఫీ చేస్తా అని రేవంత్ సర్కారు చెప్పడం ఇది ఘోరమైన మోసం. 2018 ముందు రుణం తీసుకున్న రైతులు వ్యవసాయ రైతులు కారా అని ప్రశ్నించారు. కాబట్టి రైతు వ్యవసాయం కోసం తీసుకున్న రుణాన్ని మాఫీ చేస్తాను అని చెప్పి కాల పరిమితులు పెడుతూ రైతులను మోసం చేస్తే రైతులు భవిష్యత్తులోకాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని క్షమించారని తెలియ జేస్తున్నాం. అదేవిధంగా ఇప్పటివరకు కూడా రైతుబంధు లేదా రైతు భరోసా పేరుతోటి రైతాంగానికి వ్యవసాయ పెట్టుబడికి డబ్బులు ఇవ్వకపోవడం కాంగ్రెస్ మోసానికి నిదర్శనం, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఒక మోసం, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఒక దగా, ఇది రైతులను, విద్యార్థులను , నిరుద్యోగులను, మోసం చేసే ప్రభుత్వం అని తెలియజేస్తున్నాం. కాబట్టి రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, అందరు కూడా ఈ మోస కారి ప్రభుత్వాన్ని ఎండగట్టి గద్దదించాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున పిలుపునిస్తున్నాం. ఈరోజు తాడ్వాయి మండలంలో ఉన్న రెండు అతి చిన్న బ్యాంకుల్లో సుమారు. 1753 మంది కి పైగా రైతులు రుణం తీసుకోగా అందులో 1000 మంది రైతులకు కూడా రుణమాఫీ జరగలేదని తెలియ జేస్తున్నాం. ఇప్పటికైనా రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. ఈ కార్య క్రమంలో,మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు, నూశెట్టి రమేష్, బాపిరెడ్డి, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు రామ సహాయం శ్రీనివాసరెడ్డి, కొండేటి నరేష్, మాజీ సర్పంచ్ లు గడ్డం అరుణ, చిడం బాబురావు, గంగారాం సర్పంచ్ నగేష్ మాజీ మండల కో-అప్షన్ దిల్వర్ ఖాన్,గ్రామ అధ్యక్షులు విక్రమ్,ఈసం సాంబయ్య,కె శేషగిరి, గజ్జల మహేష్, సయ్యద్ హుసేన్, దుర్గం నవీన్, పాయం నర్సింగరావు, పాలకుర్తి రవి,గోగు భద్రయ్య, జాడి సాంబయ్య, అంబల సాగర్, సోలం రాము, బందెల తిరుపతి,తుమ్మల రాజేందర్ ,చింతల కోమరయ్య, ముక్తి రామారావు,అరెం కృష్ణ,కేశవ్ రావు,బెండల నర్సయ్య, సమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

# అడగడుగునా ఉల్లంఘనలు

### కోల్ కత్తా కేసులో సీబీఐ సంచలన రిపోర్ట్

కోల్ కత్తా: కోల్‌కతా హత్యాచార ఘటనపై సీబీఐ ఓ నివేదిక తయారు చేసింది. ఈ రిపోర్ట్‌ని సుప్రీంకోర్టులో సమర్పించింది. అయితే..ఇందులో సంచలన విషయాలు వెల్లడించింది దర్యాప్తు సంస్థ. నేరం జరిగిన ప్రాంతంలో సాక్ష్యాధారాలు లేకుండా చేసేందుకు ప్రయత్నం జరిగిందని, బాధితురాలి కుటుంబ సభ్యుల్ని తప్పుదోవ పట్టించారని తేల్చి చెప్పింది. సీబీఐ తరపున వాదించిన సొలిసిటర్ జనరల తుషార్ మెహతా ఈ వ్యాఖ్యలు చేశారు. ఐదో రోజు విచారణ కొనసాగుతోందని, అయితే.. క్రైమ్ సీన్‌ని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందని ఆరోపించారు. అటు ప్రభుత్వం మాత్రం అదేమీ లేదని తేల్చి చెబుతోంది. ప్రతిదీ వీడియో తీశామని, అన్ని ఆధారాలున్నాయని వివరిస్తోంది. ఈ సందర్భంగా ఎఫ్ఐఆర్నమోదైన తీరుపైనా సీబీఐఆగ్రహ్నంతి వ్యక్తం చేసింది. ఈ కేసుని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం జరిగిందని, ఈ విషయం బాధితురాలి కుటుంబ సభ్యులకూ అర్థమైందని వెల్లడించింది. “అన్నింటి కన్నాగ్రాహ్ఖంతి కలిగించే నిజం ఏంటంటే బాధితురాలి అంత్యక్రియలు పూర్తయ్యాక 11.45 గంటలకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తల్లిదండ్రులకు ఇది ఆత్మహత్యే అని చెప్పి నమ్మించారు. ఆ తరవాత అంతా వీడియో తీశారు. ఇవన్నీ చూశాక కుటుంబ సభ్యులకూ అనుమానాలు వచ్చాయి. అక్కడ ఏదో దాస్తున్నట్టు వాళ్లు సందేహించారు”- సీబీఐ

ఈ కేసులో ఆర్‌జీ కార్ హాస్పటల్ వ్యవహరించిన తీరుపైనా సీబీఐ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఇలాంటి కేసులలో ప్రోటోకాల్‌ని పక్కన పెట్టి మరీ హాస్పిటల్ అధికారులు ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ని వెంటనే విధుల్లో నుంచి తప్పించారని వెల్లడించింది. అంతే కాకుండా క్రైమ్ సీన్‌ని కాపాడడంలోనూ విఫలమయ్యారని రిపోర్ట్‌లో ప్రస్తావించింది. ఈ హత్యాచారం గురించి తెలిశాక కూడా సందీప్ ఘోష్ ఏ విధంగానూ స్పందించలేదని, తనకు ఎలాంటి సంబంధం లేదన్నట్టుగా వ్యవహరించాడని సీబీఐ స్పష్టం చేసింది. నేరం జరిగిన చోట మరమ్మతులు చేయడంపైనా సీబీఐ ఫోకస్ పెట్టింది. సందీప్ ఘోష్‌ని ఇదే విషయమై ప్రశ్నిస్తోంది.

# జన్వాడ ఫాం హౌస్ చుట్టూ చర్చ

హైదరాబాద్: తెలంగాణలో చాలామంది లీడర్లకు ఫాంహౌస్‌లు ఉన్నాయి. కానీ, జన్వాడ ఫాంహౌస్ వెరీ వెరీ స్పెషల్. 111 జీవో పరిధిలో అక్రమంగా దీన్ని నిర్మించారనే ఆరోపణలున్నాయి. హైడ్రా ఈ ఫాంహౌస్‌పై దృష్టి సారించిన నేపథ్యంలో, ఓనర్‌గా చెప్పుకుంటున్న ప్రదీప్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించడంతో ఈ ఫాంహౌస్‌పై మరోసారి పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. నగరంలో కబ్జాలపై దృష్టి పెట్టిన హైడ్రా, 111 జీవో పరిధిలోని అక్రమ కట్టడాలపై ఫోకస్ పెట్టింది. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న కట్టడాలపై కొరడా ఝులిపిస్తోంది. ఈ క్రమంలో జన్వాడ ఫాంహౌస్ కూల్చోద్దంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ప్రదీప్ రెడ్డి ఈ పిటిషన్ వేశాడు. జన్వాడ ఫాంహౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉండడంతో తమ కట్టడాన్ని హైడ్రా కూల్చే అవకాశం ఉందని ముందస్తు పిటిషన్ దాఖలు చేశాడు. కూల్చకుండా స్టే ఇవ్వాలని కోరాడు. ప్రతివాదులుగా తెలంగాణ ప్రభుత్వం, హైడ్రా కమిషన్, రంగారెడ్డి కలెక్టర్, శంకర్ పల్లి రెవెన్యూ అధికారి, చీఫ్ ఇంజినీర్, లేక్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులను చేర్చాడు. దీనిపై వాదనలు విన్న న్యాయస్థానం, హైడ్రా విధి విధానాలు ఏంటని ప్రశ్నించింది. ఏ ప్రాతిపదికన ఏర్పాటు చేశారని, కమిటీ లీగల్ స్టేటస్‌ను ప్రశ్నించింది. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని చెరువులు, కుంటలను కాపాడడమే హైడ్రా విధి అని ఏజీ హైకోర్టుకు వివరించారు. విచారణ అనంతరం, పిటిషనర్ వాదనను తోసిపుచ్చింది న్యాయస్థానం. కూల్చివేత నిబంధనల ప్రకారమే ఉండాలని స్పష్టం చేసింది. జీవో 99 ప్రకారం ముందుకు సాగాలని హైడ్రాను సూచించింది. ప్రదీప్ కన్‌స్ట్రక్షన్ ఓనర్ ప్రదీప్ రెడ్డి. పేరుకి జన్వాడ ఫాంహౌస్ ఓనర్. ఇది పక్కాగా ఇల్లీగల్ నిర్మాణం. కానీ, అందులో ఉండేది మాత్రం కేటీఆర్ కుటుంబం. అందుకు ప్రదీప్‌కి అనేక చోట్ల రియల్ ఎస్టేట్ క్లియరెన్స్‌లు ప్రతిఫలంగా అందాయి. సోమాజిగూడలో యూఎల్సీ ల్యాండ్‌ను మాజీ మేయర్‌తో కలిసి బెదిరించి క్లియర్ చేసుకున్నారు. ఈ ఫాంహౌస్‌ను కేటీఆర్‌కు లీజ్‌కి ఇచ్చి ప్రభుత్వంతో అనేక పనులు చేయించుకున్నాడు ప్రదీప్ రెడ్డి. అప్పటి ప్రభుత్వ పెద్దలతో సాగిన ఇతని ప్రయాణాన్ని రాస్తే అదో క్రైమ్ మహా కావ్యం అవుతుంది. తీస్తే బ్లాక్ బస్టర్ సినిమా అవుతుంది. జన్వాడ ఫాంహౌస్‌పై హైకోర్టులో వాదనలు జరుగుతున్న సమయంలోనే కేటీఆర్ దీనిపై స్పందించారు. తనకు ఎటువంటి ఫాంహౌస్ లేదన్నారు. అది తన మిత్రుడిదిగా చెప్పుకొచ్చారు. తాను కేవలం లీజ్‌కు మాత్రమే తీసుకున్నానని స్పష్టం చేశారు. ఫాంహౌస్‌పై హైడ్రా ఎటువంటి చర్యలు తీసుకున్నా తనకేం ఇబ్బంది లేదని, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంటే తప్పకుండా కూల్చవచ్చు అని, కావాలంటే తానే దగ్గరుండి కూలగొట్టిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకట స్వామి, గుత్తా సుఖేందర్ రెడ్డికి ఫాంహౌస్‌లు ఉన్నాయని ఆరోపించారు. కేటీఆర్ ఈ ఫాంహౌస్‌లో ఉండడానికి ప్రత్యేక కారణం ఉంది. దీని వెనుకే ఉన్న సర్వే నెంబర్ 301లో ఆయన భార్య శైలిమ భూమిని కొనుగోలు చేశారు. అక్కడ పండ్ల తోటను వేశారు. ఆ భూమిలోకి వెళ్లాలంటే, ఫాంహౌస్‌కు వెళ్లే గేటులో నుంచే వెళ్లాలి. అంతేకాదు, శంకర్ పల్లికి వెళ్లే ప్రధాన రహదారి నుంచి కూడా శైలిమ భూమి మీదుగా ఫాంహౌస్‌కు ప్రత్యేకంగా మరో రోడ్డును నిర్మించారు. ఓవరాల్‌గా చూస్తే ఈ రెండు గేట్ల మధ్య ఉన్న స్థలం అంతా రకరకాల పేర్ల మీద ఉన్నా, అక్కడ వేసిన రోడ్లు, సెటప్‌ను చూస్తే మాత్రం కంట్రోల్ అంతా ఒక్కరిదే అని స్పష్టంగా అర్థమైపోతుంది. అంతేకాదు, ఫాంహౌస్ నుంచి మరో వైపున ఉన్న ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుకు కనెక్ట్ అయ్యేలా మరో రోడ్డును కూడా ఏర్పాటు చేసుకున్నారు. అంటే ఎటువైపు నుంచి వచ్చినా ఫాంహౌస్‌కు వెళ్లొచ్చు.

గతంలో కోర్టునే తప్పుదోవ పట్టించిన వైనం

ట్రిపుల్ వన్ జీవో పరిధిలో ఉన్న జన్వాడలోని సర్వే నెంబర్ 311లో అక్రమంగా కేటీఆర్ ఫాంహౌస్ నిర్మించారంటూ గతంలో ఎన్జీటీలో ఫిర్యాదు చేశారు సీఎం రేవంత్ రెడ్డి. దీనిపై నిజానిజాలు తేల్చడానికి ఎన్జీటీ ఓ కమిటీని కూడా నియమించింది. ఆ కమిటీ రంగంలోకి దిగకుండానే హైకోర్టును ఆశ్రయించారు కేటీఆర్. తనకు ఆ ఫాంహౌస్‌తో ఎలాంటి సంబంధం లేదంటూ రిట్ పిటిషన్ వేశారు. అంతేకాదు, అది తనదంటూ ప్రదీప్ రెడ్డి కూడా హైకోర్టులో పిల్ వేశాడు. 2014లో 111 జీవో నిబంధనలకు లోబడి, పంచాయతీ నుంచి పర్మిషన్ తీసుకుని ఆ భవనాన్ని కట్టారని, దాన్నే తాను కొనుగోలు చేశానన్నాడు. ఒకవేళ అభ్యంతరాలుంటే పర్మిషన్ తీసుకున్న ఆర్నెళ్లలోనే చెప్పాలి తప్ప, ఇప్పుడు అక్రమమని చెప్పడం కరెక్ట్ కాదంటూ కోర్టు దృష్టికి తీసుకెళ్లాడు. అసలు ఓనరే కాని కేటీఆర్‌కు నోటీసులు ఎలా ఇస్తారంటూ ఆయన న్యాయవాదులు కూడా వాదనలు వినిపించారు. వీళ్ల వాదనలతో ఏకీభవించిన జస్టిస్ రాజశేఖర్ రెడ్డి, జస్టిస్ నవీన్ రావు ధర్మాసనం ఎన్జీటీకి ఈ కేసులో జోక్యం చేసుకునే అధికారం లేదంటూ తీర్పు చెప్పింది. దీంతో ఈ కేసు క్లోజ్ అయ్యింది. అయితే, 2020లో బాల్క సుమన్ చెప్పిన మాటలను బట్టి, నాలుగేళ్ల క్రితమే కేటీఆర్ ఆ ఫాంహౌస్‌ను లీజ్‌కు తీసుకున్నట్టు తేలింది. అప్పటి నుంచి ఆయన కుటుంబం అక్కడే ఉంటోంది. ఇటు, రేవంత్ రెడ్డిపై నార్సింగి పోలీసులు పెట్టిన కేసులోనూ కేటీఆర్ అక్కడే ఉంటున్నారన్న విషయాన్ని ప్రస్తావించారు. కాబట్టి కేటీఆర్ తనకు సంబంధం లేదంటూ కోర్టుకు చెప్పిన మాట అవాస్తవం. ఆయన దాన్ని లీజుకు తీసుకుని ఉంటున్నానన్న విషయాన్ని కోర్టుకు చెప్పకుండా దాచి పెట్టారు. వాస్తవానికి ఈ భూములు సత్యం రామలింగరాజు కుటుంబానివి. సత్యం స్కామ్ తర్వాత ఐటీ ఆధీనంలోకి వెళ్లాయి. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక, జన్వాడలోని భూములు ఐటీ డిపార్ట్‌మెంట్ సీజ్‌లో ఉన్నప్పటికీ, సర్వే నెంబర్ 311లో ఫాంహౌస్ నిర్మాణం జరిగింది. జన్వాడ ఫాంహౌస్‌ను తాను లీజ్‌కు మాత్రమే తీసుకున్నానని తాజాగా మరోసారి చెప్పిన కేటీఆర్, కాంగ్రెస్ నేతల ఫాంహౌస్‌లపై ప్రశ్నించారు. ఈ క్రమంలో తన పేరును ప్రస్తావించడంపై ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి స్పందించారు. తాము 111 జీవో ఉల్లంఘించలేదన్నారు. తన పై అబద్దాలను ప్రచారం చేస్తే ఊరుకోనేది లేదన్నారు. కేటీఆర్‌పై పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ఒకవేళ తాను నిబంధనలు ఉల్లంఘిస్తే బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. మరోవైపు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ స్పందిస్తూ, హైడ్రాను చూసి కేటీఆర్ భయపడుతున్నారని అన్నారు. ఫిరంగి నాలా మూసేసి, ఇంద్రభవనం లాంటి ఫాంహౌస్‌ను కేటీఆర్ కట్టారని ఆరోపించారు. ఎవరైనా ఇళ్లను లీజుకు తీసుకుంటారని, కేటీఆర్ మాత్రం ఫాంహౌస్‌ను తీసుకున్నానని చెబుతున్నారని, బినామీల పేరుతో ఆక్రమణలకు పాల్పడ్డారని మండిపడ్డారు. దీన్ని తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే రేవంత్ రెడ్డి బయటపెట్టారని గుర్తు చేశారు.

### జన్వాడ ఫాంహౌస్‌పై అనుమానాలెన్నో!

1. జీవో 111 పరిధిలోని భూముల్లో ఫాంహౌస్‌ను అక్రమంగా నిర్మించింది వాస్తవం కాదా?
2. ఈ అక్రమ కట్టడాన్ని కేటీఆర్ లీజుకు ఎలా తీసుకున్నారు?
3. అసలు, ఈ అక్రమ కట్టడానికి అనుమతి ఇచ్చింది ఎవరు?
4. లీజుకు తీసుకున్నందుకు ఎన్ని డబ్బులు కట్టారు? ఎలా ఇచ్చారు?
5. ట్రిపుల్ వన్ జీవోకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు జరిగిన మాట నిజం కాదా?
6. ఫాంహౌస్ ఎవరు కట్టినా, ఎవరు కొన్నా, అనుభవిస్తోంది మాత్రం కేటీఆర్ కుటుంబం కాదా?
7. ఫాంహౌస్‌లో కేటీఆర్ ఉండడం, ఆయన సన్నిహితులే ఫాంహౌస్‌ను, చుట్టూ ఉన్న భూములను కొనుగోలు చేయడం చూస్తే బినామీ లావాదేవీలే అన్న అనుమానాలు ఉన్నాయి

# తలక్రిందులుగా నిలబడి నిరసన

## ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో కార్యాలయంలో ఘటన

ఇబ్రహీంపట్నం: ధరణి లోపాల కారణంగా బాధితులు ఇంకా కార్యాలయాల చుట్టు తిరుగుతునే ఉన్నారు. మండల కార్యాలయంలోనే పరిష్కరించ దగ్గ సమస్యను పరిష్కరించకుండా అశ్రద్ధ వహిస్తున్నారు. దీంతో బాధితులు ఆవేదన చెందుతున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం మండలం మంగళ్ పల్లి సర్వే నెంబర్ 374 లోని 1-32 గుంటల భూమిని నిషేధిత జాబిత నుండి తొలగించాలని 8 నెలల నుండి ఆఫీస్ చుట్టు తిరిగిన ప్రయోజనం లేదంటు ముంబాయి టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ లో గోల్డుమెడల్ సాధించిన జీవన్ తన భూ సమస్య పరిష్కరించండంలో అధికారులు విఫలం చెందారని, ఉన్నత చదువులు చదివిన తనకే ఇలాటి పరిస్థితి ఉంటే ఇక సామాన్యుల కు అధికారులు ఎలా అందుభాటులో ఉంటారని ఆవేదన వ్యక్తం చేశాడు. ధరణీ సమస్య పరిష్కారం కాకపోవడంతో ఏమ్మర్వో కార్యాలయంలో తలక్రిందులుగా నిలబడి తననిరసనను తెలిపారు. దీంతో తహసిల్దార్ నా దృష్టికి ఇప్పుడే వచ్చిందిదని 20 రోజులోగా సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది.

# వైరాలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖమ్మం: ఖమ్మం జిల్లా వైరాలో సీఎంఆర్‌ఎఫ్ చెక్ లు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 183 మంది లబ్ధిదారులకు ఎంపీ రామసహాయం. రఘురామిరెడ్డి , ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతుల మీదగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం ఎంపీగా పోటీ చేసినప్పుడు వైరా నియోజకవర్గంలో ప్రజలు నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించార న్నారు. వైరా నియోజకవలోని ప్రజలందరికీ రుణపడి ఉండి వాళ్ళ రుణం తీర్చుకుంటామన్నారు. నియోజకవర్గంలోని ప్రజలంద రికీ కృతజ్ఞత లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని రైతుల పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని అన్నారు. లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్‌ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# డీఎస్సీ కీపై 28 వేలకుపైగా అభ్యంతరాలు

హైదరాబాద్: త్వరలోనే తెలంగాణ డీఎస్సీ ఫలితాలు విడుదల కానున్నాయి. పరీక్షలు పూర్తి అయిన కొద్దిరోజుల్లోనే ప్రాథమిక కీతో పాటు రెస్పాన్స్ షీట్లు అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. వీటిపై అభ్యంతరాలను స్వీకరించే గడువు కూడా ఆగస్టు 20వ తేదీతో పూర్తి అయింది. అయితే డీఎస్సీ పరీక్షల ప్రాథమిక 'కీ'పై భారీగా అభ్యంతరాలు వచ్చాయి. అభ్యర్థుల నుంచి 28 వేలకుపైగా అభ్యంతరాలు అందాయి. ఆన్ లైన్ ద్వారా స్వీకరించిన ఈ అభ్యంతరాలను పరిశీలించే పనిలో విద్యాశాఖ ఉంది. ఈ ప్రక్రియను అంతా కూడా త్వరితగతిన పూర్తి చేసేలా అడుగులు వేస్తోంది. అయితే గతంలో ఎప్పుడూ లేని విధంగా? ఈసారి జరిగిన పరీక్షపై అత్యధిక స్థాయిలో అభ్యంతరాలు వచ్చాయి. ఇందులో కొన్ని ప్రశ్నలకు సంబంధించే ఎక్కువ అభ్యంతరాలు వచ్చినట్లు తెలిసింది. డీఎస్సీ పరీక్షలకు సంబంధించిన ఫైనల్ 'కీ' లను ఈనెలాఖారులోనే ప్రకటించే అవకాశం ఉంది. ఆ వెంటనే తుది ఫలితాలను కూడా విద్యాశాఖ అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తోంది. సాధ్యమైనంత త్వరగా కొత్త టీచర్ల సేవలను వాడుకోవాలన్న ఉద్దేశ్యంతో సర్కార్ ఉంది. ఈ విషయంలో ఓ డెడ్ లైన్ కూడా పెట్టుకుని పని చేస్తోంది. ఫైనల్ కీ తర్వాత జనరల్ ర్యాకింగ్ లిస్ట్ అందుబాటులోకి రానుంది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ తర్వాత? నియామక పత్రాలను అందజేయనుంది. నిజానికి డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని పలువురు అభ్యర్థులు కోరినప్పటికీ ప్రభుత్వం వెనకడుగు వేయలేదు. గ్రూప్స్ పరీక్షలపై నిర్ణయం తీసుకున్నప్పటికీ? డీఎస్సీ పరీక్షలను యథావిధిగా నిర్వహించింది. నిర్ణయించిన షెడ్యూల్ లోపే పరీక్షలను పూర్తి చేసి? కొత్త టీచర్ల రిక్రూట్ మెంట్ ప్రక్రియను పూర్తి చేయాలని భావించింది. డీఎస్సీ పరీక్షలకు మొత్తం 2,79,957 దరఖాస్తు చేసుకోగా.. వీరిలో 87.61 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అంటే 2,45,263 మంది పరీక్షకు హాజరయ్యారు. దాదాపు 34,694 మంది అభ్యర్థులు పరీక్షలు రాయలేదు. అత్యధికంగా సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ) పోస్టులకు 92.10 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ నోటిఫికేషన్ లో భాగంగా మొత్తం 11,062 టీచర్ల పోస్టుల భర్తీకి ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 2,79,966 మంది అభ్యర్థులు అప్లై చేసుకున్నారు. జులై 18 నుంచి పరీక్షలు ప్రారంభమయ్యాయి. పోస్టుల వారీగా చూస్తే?. 2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉండగా, 727 భాషా పండితులు, 182 పీఈటీలు, 6,508 ఎస్జీటీలు, స్పెషల్ ఎడ్యుకేషన్ 220 స్కూల్ అసిస్టెంట్లు, 796 ఎస్జీటీ ఉద్యోగాలు ఉన్నాయి. డీఎస్సీ పరీక్షల్లో ఒకరోజు వచ్చిన ప్రశ్నలు మరో రోజు రావడంపై కూడా విద్యాశాఖ దృష్టిపెట్టింది. పలు ప్రశ్నలు పునరావృతం కావటానికి గల కారణాలపై ఆరా తీస్తోంది. అయితే అభ్యర్థులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సంబంధింత అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఒక సెషన్‌లో ఒక జిల్లా వారికి మాత్రమే పరీక్ష నిర్వహించామని? ఇది అభ్యర్థుల ర్యాంకులను ప్రభావితం చేయదని చెప్పుకొస్తున్నారు. పుకార్లను నమ్మవద్దని కోరుతున్నారు. డీఎస్సీ రిక్రూట్ మెంట్ ప్రక్రియ అంతా కూడా పారదర్శకంగా జరుగుతుందని చెబుతున్నారు.

# తుమ్మల కామ్... ఎందుకు...

ఖమ్మం: రుణమాఫీపై ఇప్పటి వరకు సంబంధిత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మీడియా ముందుకు రావడం లేదు. రుణమాఫీ ప్రాసెస్ ప్రారంభించిన జూలై 18 నుంచి ఇప్పటివరకు ఒక్క మీడియా సమావేశం పెట్టలేదు. ఇప్పుడు తెలంగాణ క్యాబినెట్‌లో కీలక పోర్ట్ ఫోలియో నిర్వహిస్తున్నారు. ఆయన దగ్గరున్న శాఖే రైతులకు కీలకం. అదే ఇప్పుడు ఆయనకు ఇబ్బందికరంగా మారింది. అందుకే నేను రాను బాబోయ్.. మీడియా ముందుకు అంటున్నారు ఆ అమాత్యులు. ఇంతకు ఆ మంత్రి మీడియాను ఫేస్ చేయాలంటే ఎందుకు వెనకడుగు వేస్తున్నారు.? సమాధానం లేకా? సర్కార్ ఖజానాలో పైసలు లేవా.? మంత్రికే ఆ హామీ అమలు మీద డౌట్స్ ఉన్నాయా.?తెలంగాణ ప్రభుత్వంలో ఆ కీలక మంత్రి తీరు హాట్ టాపిక్‌గా మారింది. వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావుకు.. 2 లక్షల రుణమాఫీ సమాధానం లేని సబ్జెక్ట్ అయిపోయింది. రుణమాఫీపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి. అపోజిషన్ అయితే అందరికీ రుణమాఫీ కాలేదని అటాక్ చేస్తూనే ఉంది. అయినా సంబంధిత మంత్రిగా ఉన్న తుమ్మల ప్రెస్ మీట్ పెట్టడం లేదు. స్వయంగా సీఎం చెప్పినా మీడియా ముందుకు రావడానికి ఇష్టపడటం లేదు. కేవలం ప్రెస్‌నోట్లు ఇచ్చి సరిపెడుతున్నారు తుమ్మల. కొన్ని టెక్నికల్ కారణాలతో రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదు. ఆధార్‌లో పేర్లు తప్పుగా ఉండటం.. ఆధార్ సంఖ్యలో తప్పులు దొర్లడం, రెండు లక్షలపైన ఉన్న అమౌంట్‌ను చెల్లిస్తేనే రుణమాఫీ జరుగుతుందనే కండీషన్‌తో రుణమాఫీ జరగలేదు. ప్రభుత్వం కూడా మొదట్లో 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు కేవలం 18వేల కోట్లు మాత్రమే నిధులు విడుదల చేసింది. దీంతో బీఆర్ఎస్, బీజేపీ తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. విపక్ష పార్టీల విమర్శలకు కౌంటర్ ఇవ్వడంలో వెనకబడిపోయామని భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఏకకాలంలో 18 వేల కోట్లు విడుదల చేసినా అనుకున్నంత పాజిటివ్ టాక్ రాలేదని చర్చించుకుంటున్నారు నేతలు. ఈ విషయంలో ప్రభుత్వ పెద్దలు కూడా అసంతృప్తిగా ఉన్నారట. ఈ మొత్తం వ్యవహారంను డీల్ చేస్తున్న వ్యవసాయశాఖ.. రైతులకు సరైన సమాచారం ఇవ్వడంలో వైఫల్యం చెందిందనే విమర్శలు వస్తున్నాయి. రుణమాఫీపై ఇప్పటి వరకు సంబంధిత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మీడియా ముందుకు రావడం లేదు. రుణమాఫీ ప్రాసెస్ ప్రారంభించిన జూలై 18 నుంచి ఇప్పటివరకు ఒక్క మీడియా సమావేశం పెట్టలేదు. విపక్షాలు చేసిన విమర్శలకు కౌంటర్ కూడా ఇవ్వడం లేదు. స్వయంగా ప్రభుత్వ పెద్దలు ఆదేశించినా.. ప్రెస్‌మీట్ పెట్టకపోవడంపై రకరకాల చర్చలు జరుగుతున్నాయి. రుణమాఫీపై సంబంధిత శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు మీడియా ముందుకు రాకపోవడంతో.. చేసేదిలేక ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశం పెట్టి మాట్లాడారు.

ఇప్పుడు ఈ టాపిక్ అటు ప్రభుత్వంలో.. ఇటు కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీరుపై ప్రభుత్వ పెద్దలు గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. సంబంధిత శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరావు ఎందుకు మౌనంగా ఉంటున్నారనేది డిస్కషన్ పాయింట్ అయింది. రుణమాఫీపై మంత్రే సంతృప్తిగా లేరా.. లేక లోన్ మాఫీపై తుమ్మలకే అనునామాలు ఉన్నాయా.. లేకపోతే ఆయన వ్యవహారశైలినే అలా ఉంటుందా అర్థం కాక తల పట్టుకుంటున్నారు హస్తం పార్టీ లీడర్లు.

# ఎల్ ఆర్ ఎస్ కోసం కసరత్తు...

హైదరాబాద్: ఎల్ఆర్ఎస్ (లే అవుట్ల క్రమబద్ధీకరణ) దరఖాస్తులను పరిష్కరించటంపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ చేస్తోంది. మూడు నెలల్లోనే ఈ దరఖాస్తులను క్లియర్ చేయాలనే ఉద్దేశ్యంతో సర్కార్ ఉంది. ఇదే విషయంపై అధికారులకు ఆదేశాలు కూడా అందాయి.

సాధ్యమైనంత త్వరగా దరఖాస్తులను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. 75 శాతం దరఖాస్తులకు సంబంధించిన పూర్తి వివరాలు లేనట్లు తేలటంతో? ఇటీవలే దరఖాస్తుదారులకు మరో అవకాశం కూడా కల్పించింది. కావాల్సిన పత్రాలను ఆన్ లైన్ లోనే సమర్పించేలా.. సవరణకు ఛాన్స్ ఇచ్చింది. వెబ్ సైట్ లో సిటిజన్ లాగిన్ ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. 2020లో ఎల్ఆర్ఎస్ స్కీమ్ ను తీసుకొచ్చారు. ఇందుకోసం గ్రామాలు, పట్టణాల్లో భారీగా దరఖాస్తులు వచ్చాయి. ఈ స్కీమ్ లో భాగంగా?అక్రమ లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించారు. ఈ ప్రక్రియపై తీవ్రస్థాయిలో విమర్శలు రాగా? గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాస్త వెనక్కి తగ్గింది. ఆ తర్వాత ఎల్ఆర్ఎస్ విషయంలో పెద్దగా ముందుకు వెళ్లలేదు. అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ?ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ఫోకస్ పెట్టింది. సాధ్యమైనంత త్వరగా వీటిని పరిష్కరించాలని యోచిస్తోంది. 2020 ఏడాదిలో చాలా మంది తమ ప్లాట్లకు సంబంధించి ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్నారు. రూ. 1000 ఫీజును కూడా చెల్లించారు. ప్రస్తుతం ఈ దరఖాస్తులను పరిష్కరించే దిశగా అడుగులు పడుతున్న క్రమంలో? చాలా మందికి ఎల్ఆర్ఎస్ నెంబర్ తెలియటం లేదు. ఇందుకు సంబంధించిన పత్రాలు కూడా దొరకటం లేదని చెబుతున్నారు. అయితే ఎల్ఆర్ఎస్ నెంబర్ ను సింపుల్ గా తెలుసుకునే అవకాశం ఉంది. ఇందుకు కేవలం దరఖాస్తు చేసుకున్న సమయంలో ఫోన్ నెంబర్ ఉంటే సరిపోతుంది. ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వాళ్లు వెబ్ సైట్ లోకి వెళ్లాలి. ఇక్కడ ఆఫీసియల్ లాగిన్, సిటిజన్ లాగిన్ కనిపిస్తుంది. సిటిజన్ లాగిన్ పై నొక్కాలి.

ఇక్కడ మీ మొబైల్ నెంబర్ ను నమోదు చేయాలి. మీకు ఓటీపీ వస్తుంది. ఆ నెంబరును ఎంట్రీ చేయాలి.

వెరిఫైయిడ్ ఓటీపీపై క్లిక్ చేస్తే మీకు హోం పేజీ ఓపెన్ అవుతుంది.

ఇక్కడ అప్లికేషన్ స్టేటస్ అనే ఆప్షన్ పై కనిపిస్తుంది.

దీనిపై నొక్కితే ఇక్కడ మీ అప్లికేషన్ నెంబర్ కనిపిస్తుంది. మీ వివరాలు కూడా డిస్ ప్లే అవుతాయి.

మీ దరఖాస్తు యొక్క స్థితి(స్టేటస్) కూడా తెలుస్తుంది.

పేమెంట్ చేసిన వివరాలను కూడా ప్రింట్ తీసుకునే అవకాశం ఉంటుంది.

అప్ లోడ్ చేసేందుకు మరోసారి ఛాన్స్?!

దరఖాస్తు చేసుకున్న సమయంలో చాలా మంది ధ్రువపత్రాల వివరాలను ఇవ్వలేదు. దీంతో చాలా అప్లికేషన్లపై సందిగ్ధత నెలకొంది. దీంతో సంబంధిత పత్రాలను అప్ లోడ్ చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.

సిటిజన్ లాగిన్ లోకి వెళ్లి సేల్ డీడ్, ఈసీ, మార్కెట్ విలువ ధ్రువీకరణ పత్రం, లేఅవుట్ కాపీ వంటి డాక్యుమెంట్లను దరఖాస్తులను అప్ లోడ్ చేసుకోవచ్చు. మరోవైపు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల్లో ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకునేందుకు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగరాభివృద్ధి సంస్థలు, జిల్లా కలెక్టరేట్లలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేస్తున్నట్లు సర్కార్ పేర్కొంది. దరఖాస్తుదారులు ష్త్రబిబిజూబ:/ /శ్రీతీబ. బివశ్రీజీనిణజీనిజీ. ఇనీల. తిని/శ్రీజీఎనీబీబిబ/ వెబ్ సైట్ లోకి వెళ్లి ప్రాసెస్ ను పూర్తి చేసుకునే అవకాశం ఉంది. ఇక్కడ అప్లికేషన్స్ అప్ లోడ్ ఆప్షన్ పై నొక్కి?. మీ ప్లాట్ కు సంబంధించిన పత్రాలను అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. సేల్ డీడ్, ఈసీ, మార్కెట్ విలువ నిర్ధారిత పత్రం, లేఅవుట్ కాపీ తదితర పత్రాలను అప్ లోడ్ చేసుకోవచ్చు. ఈ డాక్యుమెంట్స్ 5 ఎంబీలోపే ఉండాలి. ధ్రువపత్రాలను అప్ లోడ్ చేయటం ద్వారా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సర్కార్ భావిస్తోంది.

# హోటల్స్ కు ఎమ్మెల్యే మాస్ వార్నింగ్

హైదరాబాద్: గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అది హైదరాబాద్ మహానగరంలో అయితే పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. నగరం నలుమూలల ఇదే పరిస్థితి. కొద్దిపాటి వర్షానికే రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. కురిసిన వర్షపు నీరు ఎక్కడిక్కడ నిలిచి ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. రోడ్లపై వాహనాలే కాదు.. పడవలు నడపాలన్నంత అస్తవ్యస్తంగా మారుతుందంటే ఆశ్చర్యపోనవసరం లేదు. ఈ పరిస్థితి నగరంలోని చాలా ప్రాంతాలతోపాటు పాతబస్తీ టోలిచౌకి చౌరస్తాలో కూడా ఏర్పడుతుంది. ఈ ఏరియాలో ఎప్పుడు చిన్నపాటి వర్షం కురిసినా మొత్తం చౌరస్తాలో నీరు నిలిచిపోతుంది. ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో భారీ వర్షం కురిసినప్పుడు తలెత్తే సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరకకపోవడంతో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులకు తలకు మించిన భారంగా తయారవుతోంది. కోట్లు ఖర్చు పెట్టి మరీ సౌకర్యాలు సమకూరుస్తున్నప్పటికీ ఇలాంటి పరిస్థితులే ఎదురవతున్నాయి. సమస్యకు ఖచ్చితమైన పరిష్కారం దొరకపోవడంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. నగరంలోని ఉన్నతస్థాయి ఇంజనీర్ల ద్వారా టోలిచౌకి చౌరస్తాలో ఉన్న సమస్యకి పరిష్కారం కోసం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ.. ఇక్కడ ఎలాంటి సమస్యలు లేవని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే స్థానిక ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. టోలిచౌకి చౌరస్తాలో స్థానికంగా ఉన్న ఓ హోటల్ నుంచి బిర్యానీ వ్యర్థ పదార్థాలు, కూరగాయల చెత్తను మూటలుగా కట్టి ఆ మార్గంలో ఉన్న పైప్ లైన్ లోనే వేస్తూ ఉండడంతో ఆ ప్రాంతంలో నీరు నిలిచిపోతుందని అధికారులు గుర్తించారు. భారీ వర్షాలు కురిసినప్పుడు ఈ సమస్య మరింత ఎక్కువవుతోంది. ఈ సమస్యపై స్థానిక ప్రజల నుంచి ఫిర్యాదులు అందుకున్న అధికారులు పరిష్కారానికి చర్యలు చేపట్టారు. దీంతో ఇది చివరికి స్థానిక ఎమ్మెల్యే కౌసర్



మొహియుద్దీన్ దృష్టికి చేరింది. హోటల్ నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు పైపు లైనులో వేస్తుండడంతోనే సమస్య ఉత్పన్నమవుతుందని తెలుసుకున్నారు ఎమ్మెల్యే. వెంటనే హోటల్ యజమానులకు వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే సహించేదీ లేదని హెచ్చరించారు. ఇలా చెత్త నాలాల్లో వేస్తే హోటల్‌ను శాశ్వతంగా మూసివేయిస్తానని బహిరంగంగానే హెచ్చరించారు. అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించి.. హోటల్ యాజమాన్యంతో నేరుగా మాట్లాడారు. ఇంకోసారి ఇలాగే సమస్యలను సృష్టించేలా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. హోటల్ యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి వల్ల ఎంతో మంది స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇకపై వ్యర్థాలను నాలా పైపు లైనులో వేయరాదని, మరోసారి ఇలాంటి సమస్యలు ఎదురవకుండా చూసుకుంటానని ప్రజలకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

# తెలంగాణలో మాటల మంటలు

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో మాటలు కోటలు దాటుతున్నాయి. నేతలు నిగ్రహం కోల్పోతున్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలు ఇంకా తాము ప్రతిపక్షంలోనే ఉన్నామన్నట్లు వ్యవహరిస్తుండగా, అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నేతలు తాము ఇంకా అధికారంలో ఉన్నామన్న భావనలోనే అహంకారపూరితంగా మాట్లాడుతున్నారు. ఈధోరణి అధికార పార్టీ నేతల్లో మరింత అసహనం పెంచుతోంది. అధికారంలో లేకపోయినా అధికారంలో ఉన్న నేతలను ధూషించడాన్ని సహించలేకపోతున్నారు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డే ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలను అటాక్ చేస్తున్నారు. విపక్షంలో ఉన్నపట్టిలాగే దూకుడు ప్రదర్శిస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును తన పదునైన మాటలతో చీల్చి చెండాడుతున్నారు. అధికారం చెప్పట్టినప్పటి నుంచి ఇదే దూకుడు కొనసాగిస్తున్నారు. మాజీ సీఎం కేసీఆర్ తన ప్రభుత్వాన్ని పడగొట్టి మళ్లీ అధికారంలోకి వస్తామని బెదిరించడంతో ముందుగా బీఆర్ఎస్ పార్టీనే సగం ఖాళీ చేసేసి కేసీఆర్‌కు పెద్ద షాక్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికలలో కూడా బీఆర్ఎస్ పార్టీని దెబ్బ కొడితేనే కేసీఆర్‌ని కట్టడి చేయగలమని గ్రహించి దెబ్బ తీసి, ఫామ్‌హౌస్‌లో నుంచి బయటకు రాకుండా కట్టడి చేశారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ ఉద్యమంతో రాజకీయంగా ఎదిగారు. అంతకుముందు రాజకీయాల్లో ఉన్నా? తెలంగాణ ఉద్యమమే కేసీఆర్‌కు గుర్తింపు తెచ్చింది. ముఖ్యమంత్రిని చేసింది. ఇక రేవంత్‌రెడ్డి కూడా రాజకీయాల్లో అంత సుఖమైన ప్రయాణం సాగించలేదు. అనేక డక్కీమొక్కీలు తిన్నారు. టీడీపీలో ఓటుకునోటు కేసు.. కాంగ్రెస్ పార్టీలో తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటూ ముఖ్యమంత్రి స్థాయికి వచ్చారు. శ్రీరాముడు వానర సైన్యంతో మహా శక్తిశాలి అయిన రావణుడిని వదించిన్నట్లే, తన మాట అసలు వినని వానర సైన్యం వంటి కాంగ్రెస్ నేతలను వెంటబెట్టుకొని రేవంత్ రెడ్డి, రాజకీయాల్లో అపర చాణక్యుడని పేరు గుర్తింపు ఉన్న కేసీఆర్‌ను ఎన్నికల్లో ఓడించారు. పామ్‌హౌస్‌కు పరిమితం చేశారు. కేసీఆర్ అంతటివాడిని రేవంత్ రెడ్డి ఓడగొట్టారనే విషయం మరిచిన కేటీఆర్, హరీశ్ రావు ఇద్దరూ సీఎం రేవంత్‌రెడ్డికి కొరకరాని కొయ్యలా తయారయ్యారు. ముప్పు తిప్పలు పెడుతున్నారు. సబ్జెక్ట్, లెక్కల ఆధారంగా రేవంత్‌రెడ్డిని బలహీనపర్చేందుకు ప్రయత్నిస్తున్నారు. రేవంత్ రెడ్డికి కావలసింది కూడా అదే. లేకుంటే ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యల జాబితా కొండంత ఉంది. కేటీఆర్, హరీశ్‌రావుతో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మంత్రులు పోరాటాలు చేస్తూ ప్రజల దృష్టిని సమస్యలపై నుంచి మళ్లిస్తున్నారు. ఇక కేసీఆర్ ఫామ్‌హౌస్ నుంచి బయటకు రాకపోయినా, రేవంత్ రెడ్డి దూకుడు, వ్యూహాలను, వైఫల్యాలను నిశితంగానే గమనిస్తున్నారు. కవిత జైలు నుంచి బయటకు వచ్చేశాక కేసీఆర్ కూడా ఫామ్‌హౌస్ నుంచి బయటకు వచ్చి రేవంత్ రెడ్డి దూకుడుకి చెక్ పెడతారని తెలుస్తోంది. ఆ ప్రయత్నంలోనే కేసీఆర్ బీజేపీ పెద్దలతో తెర వెనుక రాయబారాలు నడుపుతున్నారని రేవంత్‌రెడ్డి స్వయంగా ఆరోపిస్తున్నారు. అంటే కేసీఆర్ వలన ప్రమాదం పొంచి ఉందని రేవంత్ రెడ్డి కూడా గ్రహించిన్నట్లు భావించవచ్చు. అందుకే కాంగ్రెస్ మంత్రులు కోరుకుంటున్న స్వేచ్ఛ, గౌరవం, ప్రాధాన్యత ఇస్తూ రేవంత్ రెడ్డి ఎవరూ పక్క చూపులు చూడకుండా జాగ్రత్తపడుతున్నారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చేతులు కలిపినా ఎదుర్కొనేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేస్తున్నారు. అయితే అది అంత ఈజీ కాదంటున్నారు నిపుణులు. అందుకే ఇద్దరూ కలవకూడా దనే తరచూ కుమ్మక్కు ఆరోపణలు చేస్తున్నారు. ఒకవేళ కలిస్తే అప్పుడు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సహకారం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయం కూడా రేవంత్ రెడ్డి చాలా ముందే పసిగట్టారని చెప్పవచ్చు. అందుకే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే అభినందనలు తెలిపి విభజన సమస్యలపై చర్చలకు ఆహ్వానించారని అనుకోవచ్చు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఉండటం చంద్రబాబు నాయుడుకి ఎంత ముఖ్యమో, అదేవిదంగా ఏపీ సీఎంగా చంద్రబాబు నాయుడుగా ఉండటం రేవంత్‌రెడ్డికి కూడా అంతే అవసరం. అప్పుడే వారు తమ ఉమ్మడి శత్రువులు జగన్, కేసీఆర్‌ను కట్టడి చేయగలుగుతారు. అందుకే రేవంత్ రెడ్డి కాస్త దూకుడుగానే ముందుకు సాగుతున్నారు. ఈ దూకుడు, వ్యూహాలు, అప్రమత్తం మాత్రమే సరిపోదు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, అవసరాలు, సమస్యలు తీర్చడం కూడా చాలా అవసరం.

# కోవర్టు నెపంతో మహిళా మావోయిస్టు హత్య

### తెలంగాణ – ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఘటన
### చర్ల మండలంలో మృతదేహాన్ని వదిలేసిన మావోలు
### మృతదేహం వద్ద పార్టీ తరపున లేఖ

: ఓ మహిళా మావోయిస్టును పోలీసు కోవర్టుగా ముద్ర వేసిన మావోయిస్టులు దారుణంగా హతమార్చారు...ఈ ఘటన తెలంగాణ – ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చెన్నాపురం సమీపాన చోటుచేసుకుంది...మావోయిస్టు పార్టీకి చెందిన పల్లెపాటి రాధ అలియాస్ నీల్సో(26) పోలీసు కోవర్టుగా వ్యవహరిస్తోందనే నెపంతో మావోయిస్టులు హతమార్చారు...
మృతదేహాన్ని బుధవారం తెల్లవారుజామున చర్ల మండలం చెన్నాపురానికి వెళ్లే దారిలో గల సీఆర్‌పీఎఫ్ క్యాంపు సమీపాన వదిలేశారు. మృతదేహం వద్ద మావోయిస్టు పార్టీ ఆంధ్ర – ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పేరిట ఒక లేఖ కూడా ఉంచారు...ఈ మేరకు పోలీసులు ఆమె మృతదేహానికి భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలలో శవ పంచనామా చేయించాక కుటుంబ సభ్యులకు అప్పగించారు.... కాగా, రాధ మెడకు ప్లాస్టిక్ తాడు కట్టి చెట్టుకు లాగడం ద్వారా ప్రాణం తీసినట్టు తెలుస్తోంది. మావోలు ఉద్యమంలో చేరిన నీల్సోను బయటకు తీసుకురావడానికి ఆమె కుటుంబ సభ్యులపై పోలీసులు తీవ్రమైన ఒత్తిడి చేశారని, ఈ క్రమంలోనే ఆమె తమ్ముడు సూర్యాన్ని ఉద్యోగం పేరుతో పోలీసులు లొంగదీసుకున్నారని మావోయిస్టులు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు....పోలీస్ ఏజెంట్‌గా మారిన సూర్యం తన అక్క నీల్సో ద్వారా మావోయిస్టులకు సంబంధించిన కీలక సమాచారాన్ని పోలీస్ ఇంటెలిజెన్స్ వర్గాలకు అందించాడని ఆరోపించారు. నీల్సో వ్యవహార శైలి నచ్చక మూడు నెలల క్రితమే కమాండర్ బాధ్యతల నుంచి తప్పించామని తెలిపారు....ఆ తర్వాత ప్రజాకోర్టు నిర్వహించగా చేసిన తప్పులను రాధ అంగీకరించిందని.. ఫలితంగా ఆమెకు మరణశిక్ష విధించామని ప్రకటించారు...

**హేయమైన చర్య : ఎస్పీ రోహిత్ రాజు**

మావోయిస్టు పార్టీ నాయకుల వేధింపులు తట్టుకోలేక పార్టీని వీడి జనజీవన స్రవంతిలో కలవాలనుకున్న దళిత యువతి బంటి రాధ ఆలియాస్ నీల్సోను అతి కిరాతకంగా చంపడం హేయమైన చర్య అని భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు.సామాజిక న్యాయ మంటూ మాటలు చెప్పే మావోయిస్టులు ఇతరులను వదిలేసి కేవలం దళితురాలైన రాధను ఎందుకు చంపారో సమాధానం చెప్పాలని సూచించారు.

**రాధ అలియాస్ నీల్సో ప్రస్థానం..**

మావోయిస్టు చేతిలో హతమైన రాధ స్వస్థలం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాప్రా మండలం జవహర్‌నగర్ పరిధి న్యూ ఇందిరానగర్ కాలనీ. ఎస్సీ (మాదిగ) సామాజివర్గానికి చెందిన పల్లెపాటి బాలయ్య, బాలమ్మ దంపతుల కుమార్తె రాధ 2017లో డీఎంఎల్‌టీ(యూజీ) పూర్తి చేసింది. మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితురాలై 2018లో పార్టీలో చేరింది. ఆ తర్వాత అంచెలంచెలుగా జోన్ మిలటరీ ఇన్‌స్ట్రక్టర్‌గా, సెంట్రల్ కమిటీ సభ్యులకు రక్షణ దళం సభ్యురాలిగా పనిచేసింది. చివరగా ఏఓబీ ఏరియా కమిటీ సభ్యురాలిగా ఉండగా కోవర్టు ఆరోపణలతో మావోయిస్టుల చేతిలో హతమైంది. ఆమెపై రూ.4 లక్షల పోలీసు రివార్డు ఉందని ఎస్పీ తెలిపారు.

# మళ్లీ యాక్టీవ్ గా రామ్ మాధవ్

శ్రీనగర్: జమ్ము–కశ్మీర్ తో పాటు ఈశాన్య రాష్ట్రాల్లోకి భారతీయ జనతా పార్టీని తీసుకెళ్లడంలో కీలక నేత రామ్ మాధవ్ కృషి ఉందని కార్యకర్తల నుంచి కీలక నేతల వరకు అంగీకరించారు. జమ్ము–కశ్మీర్ లో 2015లో పీడీపీతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటులో ఆయన పాత్ర కీలకమైంది. బీజేపీని ఆ రాష్ట్ర ప్రభుత్వంలో చేర్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. నాలుగేళ్ల తర్వాత మరోసారి ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించింది ప్రభుత్వం. ఇందుకు బీజేపీలో పెద్ద చర్చలే సాగాయి. త్వరలో జమ్ముకశ్మీర్ లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు కో ఇన్ చార్జిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు రామ్ మాధవ్ ను పార్టీ నియమించింది. ఇక ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి జరుగుతున్న ఎన్నికలు కూడా కావడం గమనార్హం. కాగా, ఐదేండ్ల పాటు పార్టీలో ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన రామ్ మాధవ్ ను 2020లో పార్టీ ఆ పదవి నుంచి తొలగించింది. 2021లో తిరిగి ఆర్ఎస్ఎస్ కేంద్ర కమిటీలో చేరారు. జమ్ము కశ్మీర్ తో పాటు ఈ శాన్య రాష్ట్రంలో బీజేపీ ప్రస్థానంపై నేతలు, కిందిస్థాయి నేతలో రామ్ మాధవ్ కృషిపై విస్తృత చర్చ జరుగుతున్నది. జమ్ము కశ్మీర్ ఎన్నికల కోసం రామ్ మాధవ్ ను తేవడం వెనుక ఆయన సమర్ధత, నిబద్ధతను పార్టీ మరోసారి గుర్తించినట్లు అయ్యింది. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ల మధ్య కొంత గ్యాప్ ఏర్పడిందనే ఊహాగానాలను తోసిపుచ్చుతూ ఈ నియామకం జరిగింది. ఆయనకు అప్పగించిన బాధ్యతల్లో ఎన్నో విజయాలను గతంలో నమోదు చేసుకున్నారు. ఇక జమ్ముకశ్మీర్ లో బీజేపీ ఊహించిన ఫలితాలు సాధిస్తే, రామ్ మాధవ్ కు మరింత అగ్రపీఠం దక్కుతుందనడంలో అతిశయోక్తి లేదు.రామ్ మాధవ్ గురించి ఒక కార్యకర్త మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ఆశయాలను ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లే కీలక అర్కిటెక్ట్ గా మాధవ్ ప్రయాణం ఉంటుందని, ఇది ఆయన ప్రయాణంలో పునర్నిర్మాణం లాంటిదని పేర్కొన్నారు. 2020లో తనను పదవి నుంచి తొలగించిన తర్వాత ఆర్ఎస్ఎస్ లో ఇండియా ఫౌండేషన్ కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉండిపోయాడు. విదేశాంగ విధాన ఆలోచనలను రూపొందించడంలో నిమగ్నమయ్యాడు. డజనుకు పైగా పుస్తకాలు రాసిన ఆయన మేధస్సు, వ్యూహాత్మక ఆలోనలకు మంచి పేరుంది. బీజేపీని పలు రాష్ట్రాల్లోకి తీసుకెళ్లడంలో ఆయన వ్యూహాలు గతంలో గట్టిగా పని చేశాయి.ఇక పార్టీలోని చాలా మంది సీనియర్ నాయకుల వలే కాకుండా రామ్ మాధవ్ పార్టీ కార్యకర్తలను ప్రేరేపించగలడు. అతని వాక్చాతుర్యం ఆర్ఎస్ఎస్ లో కీలకంగా ఎదిగేలా చేసింది. బహుముఖ ప్రతిభాశాలిగా ఆయన ఎలాంటి కష్టసాధ్యమైన పనులైననా సాధించగలడనే పేరుంది. కశ్మీర్ లో ప్రస్తుతం ఆయన సేవలు అవసరం. కశ్మీర్ గురించి పలు సందర్భాల్లో ఆయన మాట్లాడారు. జేకే శాంతి ప్రక్రియలో స్థానికులను భాగస్వాములను చేయాలి వాదించిన బీజేపీ నేతల్లో ఆయన ఒకరు.కేంద్రం ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, కశ్మీర్ గురించి చర్చల్లో స్థానిక ప్రాతినిథ్యం లేకపోవడం తీవ్రమైన సమస్యగా ఆయన గతంలో పలుమార్లు అభిప్రాయపడ్డారు. జమ్ముకశ్మీర్ లో నిర్వహించే ప్రతి రాజకీయ కార్యక్రమంలో స్థానికుల పాత్ర ఉండాలనేది ఆయన మాట. అదే జమ్ము కశ్మీర్ లో రామ్ మాధవ్ కు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. ఇక రానున్న ఎన్నికల్లో ఎలాంటి ఫలితాలు రామ్ మాధవ్ సాధిస్తారో వేచిచూడాలి.

# 40 వేల మంది డ్రగ్స్ ఎడిక్ట్స్

హైదరాబాద్: తెలంగాణలో డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా మార్చుతాం అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటతో మార్పు మొదలైంది. ఉక్కుపాదం మార్క్ కన్పిస్తోంది. డ్రగ్స్, గంజాయి బ్యాచ్‌ల బెండు తీస్తున్నారు. తెలంగాణను డ్రగ్ ఫ్రీ రాష్టంగా చేయాలన్న సర్కార్ సంకల్పానికి అనుగుణంగా లా అండ్ ఆర్డర్ పోలీసు,, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్.. టీజీ న్యాబ్ ఆధ్వర్యంలో త్రిశూల్ ఆపరేషన్ కేటుగాళ్ల వెన్నులో వణుకు రేపుతోంది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లు సహా జిల్లాల్లోనూ డ్రగ్ నెట్ వర్క్‌కు కళ్లెం పడుతోంది. టీవీ9తో ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూలో సంచలనాల అంశాలను ప్రస్తావించారు టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య. నివేదికల ప్రకారం తెలంగాణ కొకైన్ వాడకంలో మూడో స్థానంలో.. గంజాయి వాడకంలో ఐదో స్థానంలో ఉందన్నారు. 40 వేల మంది కొకైన్‌కు ఎడిక్టయిన వాళు న్నారన్నారు..డ్రగ్ ఫ్రీ రాష్ట్రంగా కావాలంటే ముందుగా స్కూళ్లు, ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీలు, వర్సిటీ క్యాంపస్‌లను డ్రగ్ ఫ్రీ చేయాల్సిన అవసరం వుందన్నారు. అలాగే పల్లెబాటలో కూడా డ్రగ్స్ కట్టడిపై సామాజిక బాధ్యతగా ప్రతీ ఒక్కరూ దృష్టి సారించాల్సిన అవసరం వుందన్నారు. తెలిసో తెలియకో డ్రగ్ మాఫియా ట్రాప్‌లో పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎంతో భవిష్యత్ వున్న పిల్లలు డ్రగ్స్‌కు బానిసవరం చూస్తే బాధేస్తుందన్నారు.అలాంటి వారిలో పరివర్తను తీసుకురావడం ముఖ్యమన్నారు. ఆదిశగా చర్యలు చేపడుతున్నామన్నారు సందీప్ శాండిల్య.డ్రగ్స్,గంజాయి మాఫియాపై ఉక్కుపాదం మోపుతున్నారు. తనిఖీల్లో భారీగా సరుకుపట్టుపడుతోంది. అరెస్టులతో పాటు కేసుల సంఖ్య పెరుగుతూ ఉంది. రెండేళ్లలో తెలంగాణను డ్రగ్ ఫ్రీ రాష్ట్రంగా తయారవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం టీవీ9 చేస్తోన్న కృషిని ఆయన అభినందించారు. తెర వెనుకనైనా సరే పబ్‌ల్లో నైనా సరే..పల్లెబాటలో నైనా సరే ఎక్కడ డ్రగ్స్ వాడిన మక్కెలిరగొట్టి జైలుపాలు చేయడం ఖాయం. . డ్రగ్స్ కొన్నా అమ్మినా బట్వాడా చేసిన వాడినా ఇట్టే గుర్తించేలా ప్రపంచంలోనే అత్యున్నతమైన టెక్నాలజీ తెలంగాణలో అందుబాటులో ఉందిప్పుడు.హైదరాబాద్ మహానగరాన్ని గంజాయి విముక్త నగరంగా మార్చేందుకు అటు ఎక్సైజ్ ఎన్‌పోర్స్‌మెంట్ అధికారులు ఇటు తెలంగాణ నార్కోటిక్ పోలీసులు సంయుక్తంగా నడుం బిగించారు. వాళ్లు చేపట్టిన ఆపరేషన్ ధూల్‌పేట్ సత్ఫలితాలు ఇస్తోంది. గంజాయికి అడ్డాగా మారిన ధూల్‌పేట్‌ను గంజాయి రహిత ప్రాంతంగా మార్చడానికి అధికారులు వరుస దాడులు జరుపుతున్నారు. దీంతో గంజాయి ముఠాలు హడలెత్తిపోతున్నాయి. ఆపరేషన్ ధూల్‌పేట్ ముగియడానికి మరో పది రోజుల టైమ్ ఉన్నా అంతకుముందే అక్కడి నుంచి పెట్టెబేడా సర్దుకుని పారిపోతున్నాయి గంజాయి మాఫియా గ్యాంగ్స్.

గంజాయి మాఫియా గడ్డ ధూల్‌పేట్..!

హైదరాబాద్‌లో గంజాయి మాఫియా గడ్డ ధూల్‌పేట్. దాని అడ్డాగానే నగరం అంతటా గంజాయి అమ్మకాలు జరుగుతుంటాయి. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్‌మెంట్ ప్రతిష్టాత్మకంగా ఈ ఆపరేషన్ చేపట్టింది. పోలీసులు.. సీరియస్ యాక్షన్ ప్లాన్‌తో రంగంలోకి దిగడంతో గంజాయి సరఫరాదారులు ధూల్‌పేట్ వదిలి పారిపోతున్నారు. నెల రోజుల పాటు చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ధూల్‌పేట్‌కు వెళ్లి మరీ అక్కడ తనిఖీలు చేస్తున్నారు అధికారులు. అయితే ధూల్‌పేట్ కేంద్రంగా స్థానికుల కంటే ఇతర రాష్ట్రాలకు చెందినవారే ఎక్కువగా గంజాయి అమ్మకాలు చేస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసుల విచారణలో బయటపడింది.ఆగస్టు 1న మొదలు పెట్టిన ఈ స్పెషల్ డ్రైవ్, ఈ నెలాఖరు దాకా సాగుతుంది. ధూల్‌పేట్‌లో గంజాయి ముఠాల డేటా మొత్తం సేకరించిన తర్వాతే దాడులు మొదలు పెట్టారు అధికారులు. ఇదే క్రమంలో గత 20 రోజుల్లో 29 కేసులు నమోదు చేసి 98.6 కిలోల గంజాయిని సీజ్ చేశారు. ఇప్పటివరకు జరిపిన దాడుల్లో 106మంది గంజాయి దందాలో పాల్గొంటున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో 63మందిని అరెస్ట్ చేయగా 53మంది పరారీలో ఉన్నారు. వాళ్లను అదుపులోకి తీసుకోవడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు. నిత్యం ఇదే దందాలో మునిగి తేలుతున్న 28మందిని బైండోవర్ చేసి, 43మందిపై చార్జిషీట్‌ను ఫైల్ చేశారు అధికారులు.

అజ్ఞాతంలోకి గంజాయి బ్యాచ్

ధూల్‌పేట్‌లోని గంజాయి గ్యాంగుల్లో 250మంది వరకు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆపరేషన్ ధూల్‌పేట్ ప్రారంభం కాగానే?వాళ్లలో సగం మంది అజ్ఞాతంలోకి వెళ్లిపోయారని ఎక్సైజ్ పోలీసులు చెబుతున్నారు. వీళ్లు తిరిగి యాక్టీవ్ అయ్యే అవకాశం ఉండడంతో?ధూల్‌పేట్‌పై నిరంతర నిఘా పెట్టాయి ఎక్సైజ్ వర్గాలు. ఈ నెలాఖరు కల్లా ధూల్‌పేట్‌లో గంజాయి దందా ఖేల్ ఖతం చేయడానికి పక్కా ప్లాన్‌తో ముందుకు వెళుతున్నారు అధికారులు

# అన్ స్టాపబుల్ లో రేవంత్

హైదరాబాద్: బాలకృష్ణ డైలాగ్ చెబితే ఫ్యాన్స్ కి రోమాలు నిక్కబొడుస్తాయి. మాస్ హీరోగా బాలకృష్ణను నిలబెట్టిన అంశాల్లో ఆయన డైలాగ్ డెలివరీ ఒకటి. అయితే ఆఫ్ స్క్రీన్ లో బాలకృష్ణ తడబడతాడు. ఆయన మంచి వ్యాఖ్యాత కాదు. పదాలు వెతుక్కుంటూ మాట్లాడతారు. బాలయ్య స్పీచ్ పలుమార్లు ట్రోల్స్ కి గురైంది. ఈ క్రమంలో బాలకృష్ణ హోస్ట్ గా టాక్ షో అనగానే అందరూ నవ్వుకున్నారు. అన్ స్టాపబుల్ అట్టర్ ఫ్లాప్ కావడం ఖాయమని డిసైడ్ అయ్యారు.కానీ బాలయ్య అందరి అంచనాలు తలకిందులు చేశాడు. బాలయ్య హోస్టింగ్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. తెలుగు ఎంటర్టైన్మెంట్ యాప్ ఆహాలో ప్రసారమైన అన్ స్టాపబుల్ సీజన్ వన్ గ్రాండ్ సక్సెస్. ఆయన గెస్ట్స్ ని ట్రీట్ చేసిన తీరు మెప్పించింది. అలాగే అన్ స్టాపబుల్ షోని ఇతర టాక్ షోలకు భిన్నంగా డిజైన్ చేశారు. గెస్ట్స్ లైఫ్ లో ఉన్న కాంట్రవర్సీలను బాలకృష్ణ తెరపైకి తెచ్చేవాడు. టాక్ షో ఆద్యంతం షోని సక్సెస్ చేయడంలో బాలకృష్ణ సక్సెస్ అయ్యాడు.అన్ స్టాపబుల్ షోలో టాప్ స్టార్స్ పాల్గొనడం మరొక విశేషం. మీడియా ముందుకు రావడానికి పెద్దగా ఇష్టపడని ప్రభాస్ అన్ స్టాపబుల్ షోకి వచ్చాడు. బాలకృష్ణ–ప్రభాస్ ఎపిసోడ్ చూసేందుకు ఆడియన్స్ పోటెత్తారు. దెబ్బకు ఆహా యాప్ సర్వర్లు క్రాష్ అయ్యాయి. ప్రభాస్ ఎఫైర్ రూమర్స్, పెళ్లి మేటర్ వంటి సెన్సిటివ్ క్వచ్చన్స్ బాలకృష్ణ అడిగాడు. ప్రభాస్ తనదైన శైలిలో సమాధానాలు చెప్పి తప్పించుకున్నాడు. అలాగే మహేష్ బాబు, పవన్ కళ్యాణ్ వంటి టాప్ స్టార్స్ అతిథులుగా అన్ స్టాపబుల్ షోకి హాజరయ్యారు.బావ చంద్రబాబు నాయుడును బాలకృష్ణ ఇంటర్వ్యూ చేయడం విశేషం. చంద్రబాబు నాయుడు రాజకీయ చరిత్రలో మచ్చగా ఉన్న ఆగస్టు సంక్షోభం వీరి మధ్య చర్చకు వచ్చింది. ఎన్టీఆర్ ని అధికారం నుండి తప్పించడానికి గల కారణాలు చంద్రబాబు ఓపెన్ గా మాట్లాడాడు. గతంలో చంద్రబాబు ఎన్నడూ ఈ విషయం పై స్పందించింది లేదు. ఇలాంటి ప్రత్యేకతల కారణంగా అన్ స్టాపబుల్ గ్రాండ్ సక్సెస్ అయ్యింది.రెండు సీజన్స్ సక్సెస్ఫుల్ గా పూర్తి చేసుకున్న అన్ స్టాపబుల్ షో సీజన్ 3కి సిద్ధం అవుతుంది. దసరా కానుకగా అన్ స్టాపబుల్ సీజన్ 3 ప్రారంభం కానుందట. సీజన్ 3కి గెస్ట్స్ లిస్ట్ మైండ్ బ్లాక్ చేసేలా ఉంది. తెలంగాణాలో వైభవం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన డైనమిక్ లీడర్ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారట. అలాగే సూపర్ స్టార్ రజినీకాంత్ సైతం పాల్గొనే అవకాశం కలదట. బాలకృష్ణ అల్లుళ్ళు, కూతుళ్లు సైతం హాజరయ్యే అవకాశం కలదట. ఈ న్యూస్ టాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.

# అమెరికాలో ఎన్నారై అరెస్ట్

### రోగులపై లైంగిక దాడులు
### 13వేల వీడియోలు స్వాధీనం...

న్యూయార్క్: ఒమైర్ ఏజాజ్. వయస్సు 40ఏళ్లు. అమెరికా లో ఉంటున్న భారతీయ డాక్టర్‌రోగులకు సేవ చేస్తూ... దేశానికి మంచి పేరు తీసుకురావల్సిన ఈ డాక్టర్ దారి తప్పాడు. తన దగ్గరకు వచ్చిన రోగుల నగ్న వీడియోలు చిత్రీకరించాడు. అతని భార్య ఫిర్యాదుతో ఏజాజ్‌ను ఈనెల 8న అమెరికా పోలీసులు అరెస్ట్ చేసినట్టు ఫాక్స్ న్యూస్ తెలిపింది. అయితే... విచారణలో ఏజాజ్ వికృత చర్యలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. ఆస్పత్రిలో దుస్తులు మార్చుకునే ప్రాంతాలు, బాత్‌రూమ్‌లు, పేషెంట్ల రూమ్‌ల్లో రహస్య కెమరాలు అమర్చాడు ఏజాజ్. రోగుల నగ్న వీడియోలు చిత్రీకరించాడు. రెండేళ్ల వయస్సున చిన్నారులను వదల్లేదా కీచకుడు. దుస్తులు మార్చుకునే సమయంలో రికార్డ్ అయిన మహిళలు, చిన్నారుల న్యూడ్ వీడియోలు చూస్తూ.. పైశాచిక ఆనందం పొందేవాడని విచారణలో తేలింది. ఆస్పత్రిలోనే కాదు.. తన సొంత ఇంట్లో కూడా రహస్య కెమెరాలు పెట్టుకున్నాడు ఏజాజ్. అతడి వికృత చేష్టలను గమనించిన అతని భార్య.. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో... ఏజాజ్‌ను అరెస్ట్ చేశారు అక్కడి పోలీసులు. వేల సంఖ్యలో ఉన్న డిజిటల్ వీడియోలు, ఫొటోలను ఏజాజ్ భార్య.. పోలీసులకు అందించింది. అవి చూసి.. అక్కడి పోలీసులే షాక్ అయ్యారు.కామాంధుడైన ఏజాజ్ ఎంత దారుణంగా ప్రవర్తించాడంటే... తన దగ్గరకు చికిత్స కొసం వచ్చిన మహిళలపై.. వారికి తెలియకుండానే లైంగిక దాడి చేశాడు. చికిత్స కోసం వచ్చిన వారికి మత్తు ఇంజక్షన్లు ఇచ్చేవాడు. వారు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాక.. వారిపై లైంగిక దాడికి పాల్పడ్డాయి. ఆ వీడియోలు కూడా రికార్డ్ చేసుకున్నాడు.

భారతీయ డాక్టర్ నేరాల చిట్టా...

2011లో వర్క్ వీసాపై అమెరికా వెళ్లాడు ఏజాజ్. మిషిగన్ రాష్ట్రం ఓక్లాండ్ కైంటీలోని రోచెస్టర్ హిల్స్ నగరంలో ఉంటున్నాడు. అతని ఇంట్లో దొరికిన వేలాది న్యూడ్ వీడియోలను పోలీసు అధికారులు పరిశీలిస్తున్నారు. అతని బాధితులు చాలా మందే ఉండి ఉంటారని భావిస్తున్నారు. ఏజాజ్ నేరాల చరిత్ర పెద్దదే అని చెప్తున్నారు. ఈ కేసులో ఇంకా విచారణ చేయాల్సి ఉందని.. దర్యాప్తు పూర్తయిన తర్వాత.. అన్ని విషయాలు బయటపెడతామన్నారు. బయట ప్రదేశాల్లో కూడా రహస్య కెమెరాలతో... మహిళలు, చిన్నారుల న్యూడ్ వీడియోలు తీసునట్టు గుర్తించారు. 2023లో గోల్డ్‌ఫిష్ స్విమ్మింగ్ క్లబ్‌లోని డ్రెస్సింగ్ రూమ్‌లో కూడా రహస్య కెమెరాలు పెట్టాడు ఏజాజ్. అక్కడ.. తల్లీ, ఆమె పిల్లలు దుస్తులు మార్చుకుంటున్న వీడియోను రికార్డ్ చేసినట్టు గుర్తించారు. ఇలా.. చాలా మంది తల్లులు, పిల్లల నగ్న వీడియోలు తీశాడు ఏజాజ్. రోచెస్టర్ హిల్స్‌లోని ఏజాజ్ ఇంట్లో నుంచి 13వేల న్యూడ్ వీడియోలు ఉన్న హార్డ్‌డిస్క్‌ను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. 15 ఎక్స్‌టర్నల్ డివైజ్‌లను కూడా తీసుకున్నారు. వాటన్నింటినీ పరిశీలిస్తున్నారు. ఏజాజ్ బాధితులు వేల సంఖ్యలో ఉండొచ్చని... ఎవరైనా ఫిర్యాదు చేస్తే.. కేసులు నమోదు చేస్తామంటున్నారు. బాధితులు ఫిర్యాదు చేసేందుకు మెయిల్ ఐడీ కూడా ఇచ్చారు.

యూఎస్‌లో వ్యభిచార ముఠాలో తెలుగు యువకులు...

అమెరికాలో వ్యభిచారం చేస్తూ... తెలుగు యువకులు పోలీసులకు పట్టుబడ్డారు. టెక్సాస్ లోని డెంటన్‌లో తెలుగు యువకులను అరెస్ట్ చేశారు అక్కడి పోలీసులు. డెంటన్ కౌంటీ షెరీఫ్‌లో వ్యభిచారాన్ని అరికికట్టేందుకు... పోలీసుల సహకారంతో స్టింగ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో 18 మందిని పట్టుకున్నారు. వీరిలో ఏడుగురు భారతీయులు కాగా... ఐదుగురు తెలుగు యువకులు. వారి పేర్లు... నిఖిల్ బండి, మోనిష్ గల్లా, నిఖిల్ కుమ్మరి, జై కిరణ్ మేకలా, కార్తీక్ రాయపాటి.

# ప్రజాభవన్ వద్ద గురుకుల ఉపాధ్యాయుల ధర్నా

నిబంధనలకు విరుద్ధంగా తమను జోన్లు మారుస్తూ బదిలీల చేశారని ఆరోపిస్తూ రాష్ట్రంలోని గురుకుల ఉపాధ్యాయులు బుధవారం రాత్రి ప్రజాభవన్ వద్ద ధర్నాకు దిగారు. రాష్ట్రంలో ఒప్పంద విధానంలో పనిచేస్తున్న తమను 2023లో గత ప్రభుత్వం రెగ్యులర్ చేసిందని తెలిపారు. అయితే జులైలో తమనూ బదిలీ చేస్తు అధికారులు ఉత్తర్వులు ఇవ్వడంతో రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించగా సెప్టెంబరు దాకా కోర్టు స్టే ఇచ్చిందని తెలిపారు. ఇదిలా ఉండగా బుధవారం కౌన్సిలింగ్ పేరుతో గురుకుల కార్యదర్శి తమను పిలిపించి రాగానే బదిలీ ఉత్తర్వులు చేతిలో పెట్టారు. దీనిపై నిరసగా ఉదయం నుంచి సాయంత్రం 7 గంటల వరకు కార్యాలయం వద్దనే బైఠాయించినా పట్టించుకోకుండా వెళ్లారు. దాంతో దిక్కుతోచని స్థితితో న్యాయంకోసం కోసం ప్రజాభవన్ వద్దకు రావాల్సి వచ్చిందని వాపోయారు. 317 జీవో ప్రకారం ఖమ్మం జోన్ నుంచి ఆదిలాబాద్ జోన్‌కు, చార్మినార్ నుంచి గద్వాల్‌కు జోన్లు మారుస్తూ బదిలీలు చేశారు. జీరో సర్వీస్ ఉన్న తమకు 317 జీవో వర్తించదని కోర్టు స్టే ఇచ్చినా అదేమీ పట్టించుకోకుండా గురుకుల కార్యదర్శి వ్యవహరించారని ఆందోళన వ్యక్తం చేశారు.
ఎన్నికల ముందు 317 జీవో రద్దు చేస్తామని హామీఇవ్వడంతో తాము కాంగ్రెస్‌కు అండగా ఉన్నామని, ఇప్పుడు ముఖ్యమంత్రి, మంత్రులకు తెలియకుండా అధికారులు ఇష్టానుసారంగా బదిలీ చేస్తున్నారని ఆరోపించారు. గురుకుల ఉపాధ్యాయలు బైఠాయించిన విషయం తెలియగానే రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి వారి వద్దకు వచ్చి గురువారం మీ ప్రతినిధుల్ని సచివాలయం తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో అక్కడి నుంచి వారు నిష్క్రమించారు.

# ప్యారిస్ ఒలింపిక్స్ స్టార్ సంచలన నిర్ణయం.. 24 ఏళ్లకే రిటైర్మెంట్



భారత టేబుల్ టెన్నిస్ స్టార్ ప్లేయర్ అర్చన కామత్ సంచలన నిర్ణయం తీసుకుంది. టేబుల్ టెన్నిస్‌కు అర్చన కామత్ రిటైర్మెంట్ ప్రకటించింది. 24 ఏళ్ల కామత్ ఉన్నత చదువులు చదివేందుకు అమెరికా వెళ్లనున్నట్లు తెలుస్తోంది.

ఈ క్రమంలోనే ప్రొఫెషనల్ టేబుల్ టెన్నిస్‌కు ఆమె వీడ్కోలు పలికింది. ఈ విషయాన్ని కామత్ కోచ్ అన్షుల్ గార్గ్ ధ్రువీకరించాడు. ప్యారిస్ ఒలింపిక్స్ ముగించుకుని భారత్‌కు తిరిగి వచ్చిన తర్వాత కామత్ తన కెరీర్ గురుంచి చర్చించినట్లు అన్షుల్ తెలిపాడు. "లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్-2028లో పతకం సాధించడం చాలా కష్టమైన పని నేను కమత్‌కు చెప్పాను. అందుకోసం తీవ్రంగా శ్రమించివలసి ఉంటుంది. ఎందుకంటే ఆమె టాప్- 100 ర్యాంకు జాబితాలో లేదు. అయితే గత రెండు నెలల్లో ఆమె చాలా మెరుగుపడింది. దీంతో ఆమె విదేశాలకు వెళ్లి ఉన్నత విద్యను అభ్యసించాలని నిర్ణయించుకుంది. ఒక్కసారి ఆమె నిర్ణయం తీసుకుంటే దానిని మార్చడం ఎవరి తరం కాదు. అయితే ఏ క్రీడలోనైనా అగ్రశ్రేణి ఆటగాళ్లకు సాధారణంగా ఎటువంటి సమస్య ఉండదు.

వారికి అన్నిరకాల సపోర్ట్ ఉంటుంది. కానీ యువ ఆటగాళ్లు పరిస్థితి వేరు. వారికి శిక్షణ, మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎవరూ భరోశా ఇవ్వలేకపోతున్నారు. అంతేకాకుండా వారు జీవనోపాధిని కూడా కోల్పోతున్నారు. ఈ క్రమంలోనే కమత్ తన కెరీర్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ షాకింగ్ నిర్ణయం తీసుకుందని ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌తో అన్షుల్ పేర్కొన్నాడు. కాగా ప్యారిస్ ఒలింపిక్స్‌లో కమత్ పతకం సాధించికపోయినప్పటకి తన పోరాటంతో అందరిని ఆకట్టుకుంది.

ఒలింపిక్స్ చరిత్రలో భారత టేబుల్ టెన్నిస్ జట్టు తొలిసారి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకోవడంలో ఆమె కీలక పాత్ర పోషించింది. జర్మనీతో జరిగిన క్వార్టర్స్‌లో భారత జట్టు 1-3 తేడాతో ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో భారత్ తరుపున గెలిచింది అర్చన మాత్రమే.

# రోహిత్ శర్మ తేడా వస్తే తాటా తీస్తాడు : షమీ




కెప్టెన్‌గా రోహిత్ శర్మ ప్రతిభ గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. ఎంతో అనుభవం ఉన్న ఆటగాడిగా గుర్తింపు తెచ్చుకున్న రోహిత్ శర్మ, కెప్టెన్‌గా కూడా తనదైన మార్క్ చూపించాడు. ఐపీఎల్‌లో అత్యధిక టైటిల్ గెలిచిన కెప్టెన్‌గా రోహిత్ శర్మకు మంచి రికార్డు ఉంది. ఇదే సమయంలో ఇంటర్నేషన్ క్రికెట్‌లో కూడా రోహిత్ శర్మ తన ముద్ర వేశాడు. ధోని తర్వాత టీ20 వరల్డ్ కప్‌ను భారత్‌కు అందించిన కెప్టెన్‌గా రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు.

ఇదే సమయంలో వన్డే వరల్డ్ కప్ టోర్నీ, టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో జట్టును ఫైనల్స్‌కు చేర్చడంలో రోహిత్ శర్మ పాత్ర ఎంతో ఉంది.

తాజాగా రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమి స్పందించాడు. రోహిత్ కెప్టెన్సీపై షమి ప్రశంసలు కురిపించాడు. రోహిత్ శర్మ అద్భుతమైన కెప్టెన్ అని, ఆటగాళ్లకు పూర్తి స్వేచ్ఛను ఇస్తాడని అన్నాడు. అయితే కాస్త తేడా వచ్చినా ఊరుకోడని షమీ చెప్పుకొచ్చాడు. రోహిత్ శర్మలో ఉన్న అద్భుతమైన క్వాలిటీ ఏంటంటే.. అతడు ఆటగాళ్లకు ఫుల్ ఫ్రీడమ్ ఇస్తాడు, బాగా ప్రోత్సహిస్తాడు.

కానీ ఏమాత్రం తేడా వచ్చినా అస్సలు ఊరుకోడు. ఒకవేళ తప్పు జరిగిందంటే అతడు గ్రౌండ్‌లోనే ఆగ్రహం వ్యక్తం చేస్తాడని షమీ తెలిపాడు. నీ నుంచి ఇలాంటి ప్రదర్శన ఆశిస్తున్నా.. కానీ అలా చేయడం లేదంటూ మొహం మీదనే చెప్పేస్తాడు. అప్పుడు కూడా సెట్ అవ్వకపోతే రియాక్షన్స్ దారుణంగా ఉంటాయి. ఆ టైమ్ లో రోహిత్ ఎలా ఉంటాడో స్క్రీన్స్ లో చూస్తూనే ఉంటాం. హిట్ మ్యాన్ రియాక్షన్స్‌ను చూసే అక్కడేం జరుగుతోందో అర్థం చేసుకోవచ్చు అని షమి చెప్పుకొచ్చాడు.

షమీ వ్యాఖ్యలతో టీమిండియా బ్యాట్స్‌మెన్ శ్రేయస్ అయ్యర్ కూడా అంగీకరించాడు. రోహిత్ శర్మతో కలిసి చాలాకాలంగా ఆడటం వల్ల అతను ఏ టైంలో ఎలా రియాక్ట్ అవుతాడో తెలిసిపోతుందంటూ శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. సహచర ప్లేయర్ల నుంచి అతడు ఏం కోరుకుంటున్నాడనేది తమకు అర్థం అవుతుందన్నాడు అయ్యర్. దీనిపై స్పందించిన రోహిత్ శర్మ..తోటి ఆటగాళ్లకు తాను పూర్తి స్వేచ్ఛనిస్తానని, ముందు తాను నచ్చినట్టు ఉంటే వాళ్లు కూడా అలాగే ఉంటారనే ఉద్దేశంతో గ్రౌండ్‌లో సరదాగా ఉంటానని రోహిత్ తెలిపారు. ఒక్కోసారి పరిస్థితులను బట్టి సీరియస్ అవుతుంటానని పేర్కొన్నాడు.

# వేదిక మార్పు మా ఆటపై ప్రభావం చూపదు: దీప్తి



ముంబై: మహిళల టి20 ప్రపంచకప్ వేదిక మార్పు తమ సన్నాహాలపై ప్రభావం చూపదని భారత జట్టు ఆల్‌రౌండర్ దీప్తి శర్మ అభిప్రాయపడింది.

షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 3 నుంచి 20 వరకు బంగ్లాదేశ్ వేదికగా ఈ మెగా టోర్నీ జరగాల్సి ఉండగా...

అక్కడ రాజకీయ అనిశ్చితి నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వేదికను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)కి మార్చింది. ఈ నేపథ్యంలో దీప్తి మాట్లాడుతూ..

'టోర్నీ ఎక్కడ జరిగినా అత్యుత్తమ ప్రదర్శన చేయడమే మా లక్ష్యం. వేదిక మార్పు వల్ల సన్నద్ధతపై ఎలాంటి ప్రభావం పడదు. ఐసీసీ ట్రోఫీ కోసం టీమిండియా చాన్నాళ్లుగా ఎదురుచూస్తోంది. ఈ టోర్నీలో అటు బంతితో ఇటు బ్యాట్‌తో రాణించి జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషించాలనుకుంటున్నా. యూఏఈలోని పిచ్‌లు ఎలా స్పందిస్తాయనే దానిపై కొంచెం అవగాహన ఉంది. ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండాఆటను ఆస్వాదిస్తున్నా' అని దీప్తి పేర్కొంది.

ఇక ఇటీవల లండన్‌లో జరిగిన హండ్రెడ్ టోర్నీలో లండన్ స్పిరిట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన దీప్తి... సీజన్ ఆసాంతం రాణించింది. లార్డ్స్ వేదికగా జరిగిన తుదిపోరులోనూ సత్తా చాటిన దీప్తి భారీ సిక్సర్‌తో లండన్ స్పిరిట్ జట్టుకు తొలి హండ్రెడ్ టైటిల్‌ను కట్టబెట్టింది.

# చరిత్ర సృష్టించిన శ్రీలంక ఆటగాడు.. 41 ఏళ్ల ప్రపంచ రికార్డు బద్దలు




మాంచెస్టర్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో శ్రీలంక అరంగేట్ర ఆటగాడు మిలన్ రత్నాయకే సత్తాచాటాడు. జట్టు కష్టాల్లో ఉన్న సమయంలో క్రీజులోకి వచ్చిన ఈ యువ ఆటగాడు తన అద్భుత ఇన్నింగ్స్‌తో అదుకున్నాడు.

ఈ మ్యాచ్‌లో 135 బంతులు ఎదుర్కొన్న రత్నాయకే .. 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 72 పరుగులు సాధించాడు. ఇక తన అరంగేట్ర మ్యాచ్‌లోనే అదరగొట్టిన రత్నాయకే ఓ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు.

టెస్టు క్రికెట్ చరిత్రలోనే డెబ్యూ మ్యాచ్‌లో 9వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగి అత్యధిక స్కోరుపరుగులు చేసిన ఆటగాడిగా రత్నాయకే రికార్డులకెక్కాడు. ఇంతకుముందు ఈ రికార్డు భారత మాజీ క్రికెటర్ బల్వీందర్ సంధు పేరిట ఉండేది.

బల్వీందర్ 1983లో పాకిస్థాన్‌పై 71 పరుగులు చేశాడు. తాజా మ్యాచ్‌తో 41 ఏళ్ల బల్వీందర్ సంధు రికార్డును రత్నాయకే బ్రేక్ చేశాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక 236 పరుగులకే ఆలౌటైంది. శ్రీలంక బ్యాటర్లలో రత్నాయకే(72)తో పాటు కెప్టెన్ దనుంజయ డిసిల్వా(74) పరుగులు చేశాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 22 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో బెన్ డకెట్ (13), డేనియల్ లారెన్స్ (9) ఉన్నారు.

# భారత్-ఇంగ్లాండ్ పర్యటన షెడ్యూల్ విడుదల..



వచ్చే ఏడాది ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ కోసం టీమిండియా ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఈ క్రమంలో.. ఇంగ్లాండ్ మరియు వేల్స్ క్రికెట్ బోర్డు (%జుజదీ%) భారత్ తో ఐదు టెస్టుల సిరీస్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు వచ్చే ఏడాది జూన్, ఆగస్టు మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను ఆడేందుకు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. అదే సమయంలో.. భారత మహిళల జట్టు కూడా ఇంగ్లాండ్ పర్యటనలో ఉంటుంది. ఉమెన్స్ జట్టు ఐదు మ్యాచ్‌ల టీ20 అంతర్జాతీయ సిరీస్ ఆడనుంది.

భారత పురుషుల జట్టు ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జూన్ 20 నుండి ఆగస్టు 4 వరకు జరగనుంది. అలాగే.. భారత మహిళల జట్టు ఐదు మ్యాచ్‌ల టీ20 అంతర్జాతీయ సిరీస్ జూన్ 28 నుండి జూలై 12 వరకు జరగనుంది. ఆ తర్వాత.. భారత మహిళల క్రికెట్ జట్టు జూలై 16-జూలై 22 మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే ఇంటర్నేషనల్ సిరీస్‌ను కూడా ఆడనుంది. భారత్ %జం% ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్ గురించి మాట్లాడుకుంటే.. మొదటి టెస్ట్ మ్యాచ్ జూన్ 20 నుండి 24 మధ్య లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో జరుగుతుంది. ఆ తర్వాత రెండవ టెస్ట్ మ్యాచ్ జూలై 2 నుండి 6 మధ్య బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో జరుగుతుంది.

మూడో టెస్ట్ మ్యాచ్ జూలై 10 నుంచి 14 వరకు లండన్‌లోని లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో జరగనుంది. జూలై 23 నుంచి 27 వరకు మాంచెస్టర్‌లోని ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో నాలుగో టెస్టు మ్యాచ్ జరగనుంది. సిరీస్‌లోని చివరిదైన ఐదవ టెస్ట్ మ్యాచ్ జూలై 31 మరియు ఆగస్టు 4 మధ్య లండన్‌లోని కియా ఓవల్ మైదానంలో జరుగుతుంది.

# ఆ ముగ్గురి వల్లే టీ20 ప్రపంచకప్ గెలిచామన్న రోహిత్..




ద్రవిడ్, అగార్కర్, జైషాపై ప్రశంసలు

ముంబై: సుదర్ఘీ కలను సాకారం చేస్తూ భారత క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ గెలువడంలో ఆ ముగ్గరి పాత్ర కీలకమని కెప్టెన్ రోహిత్‌శర్మ పేర్కొన్నాడు. బుధవారం జరిగిన సీయెట్ కంపెనీ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో రోహిత్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచాడు. 17ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ టీమ్‌ఇండియా టీ20 ప్రపంచకప్ గెలిచిన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ పలు ఆసక్తికర అంశాలు పంచుకున్నాడు.

మెగాటోర్నీ గెలువడంలో అప్పటి చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, సెలెక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్, బోర్డు కార్యదర్శి జై షా ముగ్గురు మూడు పిల్లర్ల వలే వ్యవహరించారని పేర్కొన్నాడు. ఈ ముగ్గురి వల్లనే ఐసీసీ ట్రోఫీ కల సాకారమైందన్నాడు. ఇంటర్నేషనల్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు దక్కించుకున్న రోహిత్ మాట్లాడుతూ 'గణాంకాలు, ఫలితాల గురించి పెద్దగా ఆలోచించలేదు. అతిగా ఆలోచించకుండా ఎవరి పాత్ర వారు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించుకున్నాం.

ఇందుకు జైషా, ద్రవిడ్, అగార్కర్ నుంచి నాకు పూర్తి సహకారం లభించింది. దీనికి తోడు ప్లేయర్లందరూ సమిష్టిగా రాణించడం కలిసివచ్చింది. దశాబ్ద కాలంగా ఐసీసీ ట్రోఫీ కల నెరవేరలేదన్న బాధ ప్రతీరోజు వేధిస్తుండేది. కానీ ప్రపంచకప్ గెలిచిన తర్వాత ప్రతీ సందర్భాన్ని ఆస్వాదించాలనుకున్నాం. అందుకు తగ్గట్లు దేశం మొత్తం సంబురాల్లో భాగం కావడం జీవితంలో మరిచిపోలేనిది.

అది మాటల్లో వర్ణించలేము. బ్యాట్ల ఎంపిక విషయంలో నేను పెద్దగా ఆలోచించను. బాగుందనుకుంటే ఆడేస్తాను. విజయం రుచి తెలిసిన తర్వాత దాన్నుంచి బయటపడలేం. రానున్న రోజుల్లో కీలకమైన సిరీస్‌ల్లో ఆడాల్సి ఉంది' అని అన్నాడు. ఇదిలా ఉంటే కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, షమీ, ద్రవిడ్, హర్మన్‌ప్రీత్‌కౌర్, దీప్తిశర్మ అవార్డులు అందుకున్నారు.

# ఇంగ్లండ్ పర్యటనకు టీమిండియా.. షెడ్యూల్ విడుదల




భారత క్రికెట్ జట్టు వచ్చే ఏడాది జూన్‌లో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో తలపడేందుకు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. తాజాగా ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను బీసీసీఐ, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డులు సంయుక్తంగా ప్రకటించాయి. జూన్ 20-24 మధ్య లీడ్స్‌లోని హెడ్డింగ్లీలో జరగనున్న మొదటి టెస్టుతో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (%ఔజ%) ఫైనల్ ముగిసిన వెంటనే ఈ రెడ్‌బాల్ సిరీస్ మొదలు కానుంది.

ఈ సిరీస్ డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్‌లో భాగంగా జరగనుంది. భారత జట్టు ఇంగ్లండ్ పర్యటన జూన్ 20న ప్రారంభమై ఆగస్టు 4న ముగియనుంది. ఇక చివరగా టీమిండియా 2021లో టెస్టు సిరీస్ కోసం ఇంగ్లండ్‌లో పర్యటించింది.

అయితే ఆ సిరీస్ 2-2 డ్రాగా ముగిసింది. భారత శిబిరంలో కోవిడ్-19 వ్యాప్తి కారణంగా నాలుగు టెస్ట్ మ్యాచ్‌ల తర్వాత సిరీస్ నిలిపివేయబడింది. అప్పటి భారత్ 2-1 ఆధిక్యంలో ఉంది. ఆ తర్వాత 2022లో జరిగిన చివరి మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో సిరీస్ 2-2 డ్రా అయింది.

భారత్ ఇంగ్లండ్ టెస్టు సిరీస్ షెడ్యూల్

1వ టెస్ట్: 20-24 జూన్, 2025 – హెడ్లింగ్లీ, లీడ్స్
2వ టెస్ట్: 2-6 జూలై, 2025 – ఎడ్జ్‌బాస్టన్, బర్మింగ్‌హామ్
3వ టెస్ట్: 10-14 జూలై, 2025 – లార్డ్స్, లండన్
4వ టెస్ట్: 23-27 జూలై, 2025 – ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్
5వ టెస్ట్: 31 జూలై-4 ఆగస్టు, 2025 – ది ఓవల్, లండన్

# యూట్యూబ్ ఛానల్‌తో రోనాల్డో వరల్డ్ రికార్డ్



న్యూఢిల్లీ: దిగ్గజ ఫుట్‌బాల్ ప్లేయర్ క్రిస్టియానో రోనాల్డో.. తన కెరీర్‌లో ఇప్పుడు ఓ కొత్త అడుగు వేశారు. రెండు దశాబ్దాల పాటు ఫుట్‌బాల్‌ను శాసించిన అతను.. ఇప్పుడు కాంటెంట్ క్రియేటర్‌గా మారాడు. కొత్తగా అతను యూట్యూబ్ ఛానల్ యూఆర్ క్రిస్టియానోను స్టార్ట్ చేశాడు. అయితే ఆ ఛానల్ ప్రారంభమైన కొన్ని గంటల్లోనే రికార్డులు సృష్టించింది. యూట్యూబ్ ఫ్లాట్‌ఫామ్‌లో అతి తక్కువ సమయంలో మిలియన్ సబ్‌స్క్రైబర్లు అందుకున్న రికార్డును యూఆర్ క్రిస్టియానో ఛానల్ అందుకున్నది. అంతే కాదు, 24 గంటల్లోనే రోనాల్డో యూట్యూబ్ అకౌంట్ కోటి దాటి వరల్డ్ రికార్డును సృష్టించింది. సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్‌ల్లో.. అత్యధికంగా జనం ఫాలోఅవుతున్న ఫేమస్ పర్సనాల్టీల్లో రోనాల్డో ఒకరు. ఎక్స్ అకౌంట్‌లో ఆయనకు 112.5 మిలియన్ల ఫాలోవర్లు ఉన్నారు. ఫేస్‌బుక్‌లో 17 కోట్ల మంది, ఇన్‌స్టాగ్రామ్‌లో 63.6 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఇన్నాళ్ల వెయిటింగ్ ముగిసిందని, చివరకు యూట్యూబ్ ఛానల్ వచ్చేసిందని, సబ్‌స్క్రైబ్ చేసుకోవాలని కోరుతూ రోనాల్డో తన సోషల్ మీడియాలో పోస్టు చేశారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**